www.jananinadam.com Follow:

RNI NO:TGTEL/25/A0870

# జన నినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినప్రతిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జనినినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 15 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | మంగళ వారం 17 -06- 2025 ➤ పేజీలు : 10 ➤ వెల : రూ.5.00




2వ పేజీలో...

- అధిక ఫీజులు అధిక ధరలకు పుస్తకాలు అమ్మకం
- లబోదిబో అంటున్నా తల్లిదండ్రులు
- ఇంత జరిగినా పట్టించుకోని సంబంధిత అధికారులు
- అంతా శ్రీకృష్ణ లీలలు



## ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల..పుస్తకాల భారం

నిజామాబాద్, జూన్ 16, : అక్రమ రేషన్ బియ్యం దందా కామారెడ్డి జిల్లాలోఆగడం లేదు. అక్రమార్కులు, రేషన్ డీలర్లు కొందరు కుమ్మక్కై రేషన్ దందా కొనసాగిస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం దందా నిర్వహించే వ్యాపారులకు మూడు నెలల రేషన్ ఒకేసారి రావడంతో వారికి వ్యాపారం కలిసి వచ్చింది.గతంలో నెల నెల రేషన్ బియ్యాన్ని సేకరించి అమ్మేసి ముఠా ఈసారి జూన్ నుంచి మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తుండడంతో రేషన్ డీలర్లకు, అక్రమ రేషన్ బియ్యం దందా నిర్వహించే ముఠాకు వ్యాపారం మరింత కలిసి వచ్చినట్లయినీది. రేషన్ షాప్ ల వద్ద బియ్యం సేకరణ చేపడుతున్నారు.



2వ పేజీలో...

## ఆగని రేషన్ దందా..!



## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్16 : ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను అధికారులు సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఫస్టియర్ 67.4శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47శాతం, బాలురు 48.54శాతం మంది పాసయ్యారు. మే 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహించగా, 4,13,880 మంది మంది పరీక్షలు రాశారు. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెం టరీ ఫలితాల్లో ఉత్తీర్ణత పెరిగింది. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణత శాతం పెరగడం గమనార్హం. ఈ సారి ఫస్టియర్లో 67.4శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. 2024లో 63.86శాతం, 2023లో 62.58శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండియర్‌లో ఈ సారి 50.82 శాతం పాసైతే.. 2024లో 43.77 శాతం, 2023లో 46.06 శాతం పాసయ్యారు. కోర్సుల వారిగా ఉత్తీర్ణత వివరాలను పరిశీలిస్తే ఎంపీసీలోనే అత్యధికులు పాసయ్యారు. ఎంపీసీ కోర్సులో ఫస్టియర్‌లో 78.26, సెకండియర్‌లో 59.06శాతం ఉత్తీర్ణులయ్యారు. బైపీపీ ఫస్టియర్‌లో 71.2శాతం, సెకండియర్ లో 54.5శాతం చొప్పున పాసయ్యారు. సీఈసీ ఫస్టియర్‌లో 37.72, సెకండియర్‌లో 38.02శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించారు.**





2వ పేజీలో...

## మూడేండ్లలో అన్ని మెడికల్ కళాశాల్లో వసతులు కల్పిస్తాం

### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూన్16 : రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి. ఎంత మేర నిధులు కావాలి.. తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.



## ఎన్నిసార్లైనా విచారణకు వస్తా

- రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?
- అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు
- జైలు.. కేసులు మాకు కొత్తకాదు..
- ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ జూన్16: అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డికెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు.

2వ పేజీలో...

## యువతిపై చేయి చేసుకున్న ర్యాపిడో రైడర్

బెంగళూరు, జూన్16 : ర్యాపిడో బైక్ డ్రైవర్ ఓ యువతిపై చేయి చేసుకున్న సంఘటన సోమవారం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో చోటుచేసుకుంది. ర్యాపిడో బైక్ రైడర్ ఓ అమ్మాయిపై చేయి చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ర్యాపిడో, ఊబర్, ఓలా వంటి సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో రైడ్ బుక్ చేసుకుని ఈజీగా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ఎక్కువగా వీటిపైనే ఆధారపడి ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో బెంగళూరులో ఓ యువతి ర్యాపిడో బైక్ రైడ్ బుక్ చేసుకుంది. ఈ క్రమంలో ఆమెకు చేదు అనుభవం ఎదురైంది. ర్యాపిడో బైక్ డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంప్ చేశాడు.




## ఇక స్థానిక పోరు..

**హైదరాబాద్, జూన్ 16,: తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందడి మొదలైంది. తాజాగా మంత్రి పొంగులేటి ఎన్నికల షెడ్యూలుపై కీలక అప్డేట్ ఇచ్చారు. జూన్ నెలాఖరులోగా నోటిఫికేషన్ విడుదలవుతుందని చెప్పారు. రేపు జరగబోయే కేబినెట్ భేటీలో ఎన్నికల నిర్వహణ తేదీపై స్పష్టత వస్తుందన్నారు. ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలైంది. మంత్రుల వరుస ప్రకటనలతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. క్షేత్రస్థాయిలో రాజకీయ నాయకులు, ఆశావహులలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు, ప్రతిపక్ష పార్టీలు కూడా ఎన్నికల సన్నాహాల్లో నిమగ్నమయ్యాయి. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూలుపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు.జూన్ నెలాఖరులో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని చెప్పారు. రేపు జరగబోయే కేబినెట్ భేటీలో చర్చించి ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని ప్రకటించారు. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయాని..**

2వ పేజీలో...



## అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసీలు

### రొయ్యూరు అటవీ సమీపంలో ఉదిక్రత్త వాతావరణం

**ములుగు జూన్16 : ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను కూల్చించేందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కర్రలు, కత్తులతో ఆదివాసీలు తిరగబడ్డ సంఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని సోమవారం చోటుచేసుకుంది. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతు న్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు.**

2వ పేజీలో...

# ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల.. పుస్తకాల భారం




గోదావరిఖని: గోదావరిఖని లోని ప్రైవేట్ పాఠశాలలో శ్రీకృష్ణ లీలలు లాగా ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచి ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా తమ పాఠశాలలోనే పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, శూలు, టై, దీనితోపాటు స్పోర్ట్స్ కు సంబంధించిన డ్రెస్ కూడా కొనాలంటూ తల్లిదండ్రులపై ఆంక్షలు విధిస్తున్నారు. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు: ప్రైవేట్ పాఠశాలలో తరగతితో సంబంధం ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు ఇష్టం వచ్చిన రీతిగా ఫీజులు నిర్ణయించి తల్లిదండ్రులపై భారం పెడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక లబోదిబో అంటున్నారు. పట్టించుకోని సంబంధిత అధికారులు: ప్రైవేటు పాఠశాలలో ఇంత జరుగుతున్నా అటువైపు కన్నెత్తి కూడా చూడని సంబంధిత అధికా రులు. జూన్‌మాసం వచ్చిందంటే ప్రైవేట్‌పాఠశాలలు ప్రతిఏటా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఫీజుల విషయంలో పట్టించుకోకపోవడంపై తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. బస్సు చార్జీలు సపరేట్: దూరపాంత విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడానికి మళ్లీ ఇంటి దగ్గర దించడానికి ఫీజు తో సంబంధం లేకుండా బస్సు

మొదటిపేజీ తరువాయి...

ఫీజు సపరేట్ అంటూ తల్లిదండ్రుల దగ్గర బస్సు ఫీజు వసూలు చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ పెరిగాయి అంటూ బస్సు ఫీజు అధికంగా వసూలు చేస్తున్నారు. పాఠశాల బస్సులు కండిషన్ లో ఉన్నాయో లేవో ఆర్టీవో తనిఖీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాల బస్సులు అనేకమార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా: నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో ప్రత్యేక బుక్ స్టాల్ కౌంటర్ ను ఏర్పాటు చేసి అధిక ధరలకు విద్యార్థులకు పుస్తకాలు అమ్ముతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏ మాత్రం కూడా పట్టించుకోవడం లేదు. పాఠశాలలలో కనీస సౌకర్యాలు కరువు: ప్రవేటు పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేసిన విద్యార్థులు కనీస సౌకర్యాలు కూడా లేవంటున్నారు. తాగడానికి మంచి నీళ్లు లేకపోవడమే కాకుండా, బాత్రూంలో శుభ్రంగా లేకపోవడం, భోజనం చేయడానికి కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదంటున్నారు తల్లిదండ్రులు అంటున్నారు అంతేకాకుండా పిల్లల సైకిల్ పార్కింగ్ షెడ్డు లేకపోవడంతో ఎండకు, వానకు సైకిళ్లు ఖరాబ్ అయితున్నాయని అంటున్నారు. అంతేకాకుండా రోడ్ల పైన పార్కింగ్ చేయడం జరుగుతుందని. ఎన్నోసార్లు సైకిల్ పోయిన సంఘటన కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల యజమాన్యాలు అధిక ఫీజులు తీసుకున్న కూడా విద్యార్థులకు పాఠశాల లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరంగా ఉందని తల్లిదండ్రులు అంటున్నారు. ప్రైవేటు పాఠశాలలపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు అధిక ఫీజుల పైన, పుస్తకాల పైన, బస్సు చార్జీలు, పై ప్రైవేట్ పాఠశాల యజమానులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# ఆగని రేషన్ దందా..!

మొదటిపేజీ తరువాయి...

ఒక్కరికి జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల బియ్యం రావడంతో కొంతమంది తమకేందుకు అని రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లకి అంటగడుతున్నారు. ఇదే అదను గా భావించి రేషన్ డీలర్ లు బియ్యం పంపిణీ చేసే చోటే ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు సాగిన దందా సన్న బియ్యం పంపిణీ కూడా దందాను కొనసాగిస్తున్నారు. మూడు నెలల బియ్యం ఒకే సారీ పంపిణీ చేస్తునీడదనీతో అక్రమ బియ్యం దందా కొనసాగించే వ్యాపారుల కు మరింత కలిసి వచ్చినట్లయినీ ది. గతంలో దొడ్డు బియ్యం అక్రమ దందా కొనసాగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తే ఆ సన్న బియ్యం కూడా ఆక్రమ ముగా కొనుగోలు చేస్తున్నారు. మిల్లర్లు మరికొందరు అక్రమ బియ్యం దందాను కొనసాగిస్తున్నారు. రేషన్ బియ్యం అమ్మేవారి సంఖ్య ఎక్కువ మొత్తంలో ఉండడంతో వారి వద్ద నుంచి మధ్య దళారులు కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు. నెలకు లక్షల్లో రేషన్ బియ్యం చేతులు మారుతుండగా ఈ నెలలో మరింత రేట్టింపు స్థాయిలో అక్రమ బియ్యం దందా ను కొన సాగిస్తున్నారు. రేషన్ అక్రమ బియ్యం దందా ఎదేచ్ఛగా కొనసాగుతున్న అధికారులకు ఫిర్యాదులు చేసిన నెలసరి మామూళ్లతో తమకు పట్టనట్లుగా విజిలెన్స్ రెవిన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో మూడు పువ్వులు ఆరు కాయలు అనే సామెత లాగా అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో 761 రేషన్ దుకాణాలు ఉండగా రేషన్ డీలర్లకు జూన్ మాసంలో మూడు నెలల బియ్యం కోట ఒకేసారి రావడంతో స్టాక్ ఉంచుకోలేక మధ్య దళారులకు అక్రమంగా రేషన్ బియ్యాన్ని విక్రయిస్తున్నారు. రేషన్ అక్రమ




బియ్యం దందాను అరికట్టాల్సిన రెవిన్యూ, పోలీస్, పౌర సరఫరాల శాఖల అధికారులకు నెలసరి మామూలు చెల్లించడం వల్లనే ఈ ఆక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారు. కొంతమంది అధికారులు నామమాత్రపు తనిఖీలు చేసి మమ అనిపిస్తున్నారు. ఇటీవల కామారెడ్డి పట్టణంలో 500 క్వింటాల రేషన్ బియ్యం పట్టుబడడమే ఇందుకు నిదర్శనం. రేషన్ దందా వెనుక రైస్ మిల్లర్లు అక్రమ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ డంపులు చేస్తున్నారు. మారుమూల గ్రామాలు అడ్డాలుగా చేసుకొని అక్రమ డంపులు చేసి రాత్రికి రాత్రి రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారురైస్ మిల్లర్లు ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యాన్ని గతంలో రేషన్ దొడ్డి బియ్యం రావడంతో రీసైక్లింగ్ చేయాల్సి వచ్చేది. ప్రస్తుతం సన్న బియ్యం విక్రయిస్తుండడంతో రీసైక్లింగ్ చేయకుండానే ప్రభుత్వానికి అప్పగించవచ్చని రైస్ మిల్లర్లు భావిస్తున్నారు. రైస్ మిల్ వ్యాపారులకు మరింత కలిసి వచ్చిందని అంటున్నారు. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి ఎల్లారెడ్డి బాన్సువాడ బిచ్కుంద జుక్కల్ పిట్లం మద్నూర్ దోమకొండ రామారెడ్డి తదితర మండలంలో మారుమూల మండలాల్లో సైతం డంపులు చేసి విక్రయాలు చేపడుతున్నారు. రైస్ మిల్లులే అడ్డాగా పెట్టడం తోపాటు గోదాములు అడ్డాగా చేసుకొని రేషన్ బియ్యం నిల్వలు చేస్తున్నారు.

# ఎన్నిసార్లైనా విచారణకు వస్తా

మొదటిపేజీ తరువాయి...

రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్పా ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చా... ఫార్ములా ఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్ చేశామని గుర్తుచేశారు. మీరు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలు, దొంగ ఆరు గ్యారెంటీలు, మీరిచ్చిన డిక్లరేషన్లను అమలుచేయాల్సిందేనని డిమాండ్‌చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఏదో ఒక కమిషన్, ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. కాంగ్రెస్, బీజేపీ దొంగనాటకాలు, దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది. ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టినా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. మాలో ఒకరిద్దరినీ జైలులో పెట్టొచ్చు. కానీ లక్షలమంది కేసీఆర్ సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదని కేటీఆర్ అన్నారు.

# ఇక స్థానిక పోరు..

మొదటిపేజీ తరువాయి...

ఆ తర్వాత సర్పంచ్ (గ్రామ పంచాయతీ), మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే గ్రామాల్లో, పంచాయతీల్లో వార్డుల విభజన, ఓటరు జాబితా తయారీ పనులను పూర్తి చేసిందన్నారు. ఎంపీటీసీల విభజన, ఓటరు జాబితాను కూడా సిద్ధం చేసి ఎన్నికలకు సన్నద్ధమవుతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి స్థానిక సంస్థల ఎన్నికలు ఇవి. గత ఏడాదే ఎన్నికలు నిర్వహించాలనుకున్నా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ ఎన్నికలను ఇప్పుడు నిర్వహించడం ద్వారా క్షేత్రస్థాయిలో తమ పట్టును బలోపేతం చేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇటీవల అమలు చేసిన రైతు భరోసా, మహాలక్ష్మి వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధి పొందాలని చూస్తోంది. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ ఎన్నికలను తమ బలాన్ని తిరిగి నిరూపించుకునే అవకాశంగా చూస్తోంది. గ్రామస్థాయిలో తమ కార్యకర్తలను, నాయకులను క్రియాశీలం చేసేందుకు ఈ ఎన్నికలను వినియోగించుకోవాలని యోచిస్తోంది. బీజేపీ కూడా లోక్‌సభ ఎన్నికల విజయం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్రంలో తమ ఉనికిని మరింత పటిష్టం చేసుకోవాలని చూస్తోంది. మంత్రుల ప్రకటనల నేపథ్యంలో త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీంతో రాష్ట్రంలో రాజకీయ వేడి మరింత రాజుకోనుంది. అన్ని పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై దృష్టి సారించనున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పోటీకి సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో పాగా వేసి ఓటరు దేవుళ్లను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జూన్ 2025 చివరి నాటికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది. మొదటగా ఓఖఅ, జిఖఅ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. జూలై లేదా ఆగస్టు 2025లో ఎన్నికలు జరగవచ్చు. పోలింగ్ కేంద్రాలు, బూత్‌లు, బ్యాలెట్ బాక్స్‌ల ఏర్పాటు, మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రాజకీయ పార్టీల వ్యూహాలు: కాంగ్రెస్: అధికార పార్టీగా, గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టు బలోపేతం చేసుకోవడానికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, భూభారతి వంటి పథకాలపై దృష్టి సారించింది.

# లేడీ డాన్.. గ్యాస్ స్టేషన్ సిబ్బందిపై గన్‌తో గురిపెట్టిన మహిళ

లక్నో,జూన్16 : గ్యాస్ స్టేషన్ సిబ్బందితో ఒక కుటుంబం వాగ్వాదానికి దిగింది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి చెందిన మహిళ గ్యాస్ స్టేషన్ వ్యక్తి ఛాతిపై గన్ గురిపెట్టింది. నీ కుటుంబం గుర్తుపట్టలేనంతగా బుల్లెట్లతో కాల్చేస్తానని బెదిరించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం సాయంత్రం ఒక కుటుంబం కారులో సీఎన్‌జీ రీఫిల్ కోసం గ్యాస్ స్టేషన్‌కు చేరుకున్నది. కాగా, సీఎన్‌జీ ఫిల్ చేస్తున్న సిబ్బంది భద్రత దృష్ట్యా కారులో ఉన్న వారిని బయటకు రావాలని సూచించాడు. అయితే కారు దిగిన ఎహ్‌సాన్ ఖాన్, గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్‌తో వాగ్వాదానికి దిగాడు. మీదకు వెళ్లడంతో ఆ వ్యక్తి చేతితో తోశాడు. ఇది చూసి ఖాన్ కుమార్తె అరిబా ఆగ్రహించింది. వెంటనే కారు వద్దకు వెళ్లి రివాల్వర్ తెచ్చింది. గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్ ఛాతికి గురిపెట్టింది. నీ కుటుంబం నిన్ను గుర్తుపట్టలేనంతగా చాలా బుల్లెట్లతో కాల్చేస్తానని బెదిరించింది. అక్కడున్న వారు జోక్యం చేసుకుని సర్దిచెప్పారు. దీంతో ఆ కుటుంబం కారులో అక్కడి నుంచి వెళ్లిపోయింది. మరోవైపు గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్ ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. ఖాన్ కుటుంబాన్ని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అతడి పేరుతో రిజిస్టర్ అయిన లైసెన్స్ ఉన్న ఆ రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి నమోదు చేస్తున్నారు. కాగా, గ్యాస్ స్టేషన్‌లోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

### ఎన్సీఆర్ కెనాల్‌లో దొరికిన మోడల్ శీతల్ మృతదేహం

న్యూఢిల్లీ, జూన్16 : ఎన్సీఆర్‌లోని ఖాండ నుంచి జారోతి గ్రామాల మధ్య ఉన్న కెనాల్‌లో ఉన్న ఓ మహిళ మృతదేహాన్ని శీతల్‌గా గుర్తించారు. ఆమె హర్యానాకు చెందిన మోడల్. మ్యూజిక్ ఇండస్ట్రీలో ఆమెకు పేరున్నది. పానిపట్ సమీపంలోని ఖలీలా మజ్రా ఆమె స్వగ్రామం. ఇటీవల పానిపట్‌లోని సత్ కర్తార్ కాలేనీకి తన సోదరి నేహాతో కలిసి ఇళ్లు మారింది. శీతల్ ఫోన్‌తో కాంటాక్ట్ తెగిపోవడంతో పానిపట్‌లోని ఓల్డ్ ఇండస్ట్రియల్ ఏరియా పోలీసు స్టేషన్‌లో ఆదివారం నేహ ఫిర్యాదు చేసింది. శీతల్ చివరిసారి తన బాయ్‌ఫ్రెండ్‌తో కనిపించినట్లు ఆమె కుటుంబసభ్యులు తెలిపారు. అతని కారును కూడా శీతల్ మృతదేహం లభించిన కెనాల్ వద్ద గుర్తించారు. శీతల్‌ను ఆమె బాయ్‌ఫ్రెండ్ అటాక్ చేసినట్లు సోదరి నేహా తెలిపింది. దాడి గురించి శీతల్ వీడియో కాల్ చేసినట్లు నేహా చెప్పింది. ఆ వీడియో కాల్ తర్వాత ఆమె కాంటాక్ట్ తెలియకుండా పోయిందని నేహా తెలిపింది. ఆదివారం రాత్రి కెనాల్‌లో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. పానిపట్ నుంచి ఓ అమ్మాయి మిస్సైనట్లు ఆదివారం తమకు సమాచారం వెల్లడైందని ఖర్కోడా పోలీసు స్టేషన్ ఇంచార్జ్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ప్రాథమిక విచారణ ఆధారంగా శీతల్ మృతదేహాన్ని గుర్తించారు. ఫ్యామిలీ సభ్యులతో పోలీసులు సంప్రదించారు. శీతల్ బాయ్‌ఫ్రెండ్‌తో పాటు ఇతర కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

### ఐదుగురు మృతి.. పలువురికి గాయాలు

లక్నో, జూన్16 : ఉత్తర ప్రదేశ్‌లోని బాణసంచా కర్మాగారంలో సోమవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో తొమ్మిది మంది మహిళలు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరందిరినీ హుటాహుటీన దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించారు. అటార్సి గ్రామం లోని టపాసుల తయారీ కేంద్రంలో ఈ పేలుడు సంభవించింది. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి అత్యవసర సేవలైన అగ్నిమాపక, అంబులెన్స్, పోలీసులు భారీగా చేరుకున్నారు. చనిపోయినవారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ ఘటన పై రాజబ్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ, 'ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు అటార్సిలోని లైసెన్స్ పొందిన బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు, అంబులెన్స్, అగ్నిమాపక దళం వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళా కార్మికులు మరణించారు. తొమ్మిదిమంది గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాం. మృతదేహాలకు పోస్ట్‌మార్టం జరుగుతోంది. పేలుడు వెనుక గల కారణాన్ని దర్యాప్తు చేస్తున్నాం.' అని ఆయన వెల్లడించారు.

# అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసీలు

మొదటిపేజీ తరువాయి...

కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆదివాసులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. జెసిబికి అడ్డుపడ్డారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలోఉద్యోగిపై పెట్రోల్ పడింది. సుమారు రెండు గంటల పాటు అటవీ శాఖ అధికారులు, ఆదివాసీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విధి లేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులువెనుదిరిగారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడికి వచ్చి అడ విని పోడు చేసుకుంటూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు తాము ఉండేందుకు గుడిసెలు వేసుకుంటే ఇబ్బంది పెడుతున్నారంటూ ఆదివాసులు గొల్లుమంటున్నారు. అటవీశాఖ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించారని తమకు రక్షణ కల్పించాలని గుడిసెలను కూల్చివేసే ప్రయత్నం చేస్తే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# యువతిపై చేయి చేసుకున్న ర్యాపిడో రైడర్

మొదటిపేజీ తరువాయి...

దీంతో ఆమె రైడ్‌ను మధ్యలోనే ఆపి కిందకు దిగింది. ర్యాష్ డ్రైవింగ్‌పై అతడిని ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన బైక్ డ్రైవర్.. ఆ యువతిపై చేయి చేసుకున్నాడు. రోడ్డుపైనే యువతి చెంప ఛెళ్లుమనిపించాడు. దీంతో ఆమె ఒక్కసారిగా కింద పడిపోయింది. అక్కడున్న స్థానికులు ఈ తతంగాన్నంతా చూస్తున్నారు తప్పితే ఆపే ప్రయత్నం చేయలేదు. ఈ నెల జూన్ 14న జయనగర్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ ఘటన తాజాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సంఘటన పై బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి : పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లా లోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల, హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగినదని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లో చేపట్టిన 5 తహాసిల్దార్ భవన నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని, ఆ దిశగా పనులు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈ ఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడిగా శ్రీపతి బానయ్య

పెద్దపల్లి : మంథని పట్టణంలో ప్రముఖ క్లబ్ అయిన ఫ్రెండ్స్ క్లబ్ కార్యవర్గం ఆదివారం ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడి గా శ్రీపతి బానయ్య, ఉపాధ్యక్షుడిగా మందల సత్యనారాయణ, కార్యదర్శిగా సువర్ణ గణపతి, సంయుక్త కార్యదర్శులు గా కొమరోజు శ్రీనివాస్, మల్క గోపాల్ రావు, కోశాధికారిగా బిరుదు మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా రావికంటి సతీష్, మెండే రాజయ్య, నరెడ్ల శ్రీనివాస్, ఆకుల రాజబాపు, గట్టు శివశంకర్ లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి గా గంగాధర్ వ్యవహరించారు. ఫ్రెండ్స్ క్లబ్ అభివృద్ధి కి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు పేర్కొన్నారు...

# రైతు నేస్తంతో రైతులకు మరింత

# చేరువలో ప్రభుత్వం 9 రోజులలో రైతుభరోసా ద్వారా రైతుల ఖాతాలలో నగదు జమ

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 16:** రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతులకు మరింత చేరువ అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్లో గల ప్రొ,,జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్, ఇతర రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ విధానం ద్వారా రైతు నేస్తం రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 1వేయి 31 రైతు వేదికలను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అనుసంధానం జరిగిందని, ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి మంగళవారం రాష్ట్రంలోని రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వ్యవసాయ సాగులో అవసరమైన మెళకవలను అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రైతుభరోసా పథకంలో భాగంగా రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యభూములకు సంబంధించిన 70 లక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అర్హులైన రైతులందరికీ ఒకేసారి రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, నిరుపేద రేషన్కార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు వ్యవసాయ సాగులో సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లించి రైతులను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఒక సంవత్సరంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, రైతులు పండించిన సన్నరకం వడ్లు బియ్యంగా మారి నిరుపేదల కడుపు నింపుతున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆఖరిగింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు అందిస్తున్నామని, అన్ని రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామని అన్నారు. 18 నెలల కాలంలో వ్యవసారంగంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు రుణమాఫీ, పంట కొనుగోలు, సన్నరకం వడ్లకు బోనస్ లలో మొత్తంగా 1 లక్షా 1 వేయి 788 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, పామాయిల్ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందని, పంట సాగులో సేంద్రియ వ్యవసాయాన్ని అమలు చేసి ఆరోగ్యకరమైన పంట దిగుబడితో ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అవసరమైన పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ సాంకేతిక నైపుణ్యాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, తద్వారా ఉచిత విద్యుత్ అందడంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంపై పూర్తి అవగాహన గల రైతులతో గ్రామాలలో సభలు నిర్వహించి రైతులకు మెళకువలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వరితో పాటు లాభదాయకమైన పంటలు సాగు చేయడం, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంలో రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామగ్రామన నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కులగణన, ఎస్.సి. వర్గీకరణ అమలు చేయడం జరిగిందని, రాష్ట్రంలో దాదాపు 60 వేల మంది నిరుద్యోగ యువతకు ఒకే ఏడాదిలో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. రైతు నేస్తం ద్వారా రైతులకు పంట సాగులో మెళకువలు అందించడం జరుగుతుందని, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంట వివరాలు తెలుస్తాయని అన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, హాజీపూర్ తహశిల్దార్ శ్రీనివాసరావు దేశపాండే, మండల వ్యవసాయ అధికారి కృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పయ్యావుల పద్మముని, ఆత్మ చైర్మన్ మురళి, సంచాలకులు కుమార్ యాదవ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామారావు, అభ్యుదయ రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్లు, న్యాయవాదులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## పోస్టు భర్తీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చన్న**

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 16:** జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పి.జి.టి. (బోటనీ) పోస్టును గంటల ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చన్న ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పి.జి. కలిగి ఉండి బి.ఈడి.లో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.అర్హత గల అభ్యర్థులు ఈ నెల 19వ తేదీలోగా విద్యార్హత పత్రాలతో ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులకు ఈ నెల 20వ తేదీన ఆదర్శ పాఠశాలలో డెమో ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 9949015156 నంబర్లో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలు




రామగుండం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధమ, ద్వితీయ మరియు తృతీయ సంవత్సరము బి ఏ / బీకాం / బిఎస్సి పరీక్షలు నిర్వహించబడునని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్, జై కిసాన్ ఓజో, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. 6 వ సెమిస్టర్ పరీక్షల తేదీ ఈనెల 20వ తేదీ నుండి 25 వరకు నిర్వహించబడును. 4వ సెమిస్టర్ ఈనెల26 నుండి 2 జులై వరకు నిర్వహించబడునని. 2 వ సెమిస్టర్ పరీక్షలు 4 జూలై 11 వరకు నిర్వహించబడునని పరీక్షల సమయము మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడిన తెలిపారు.

# కార్మిక చట్టాలను రద్దు చేయడం సిగ్గు చేటు

**సి ఐ టి యు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి16:** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4లేబర్స్ కొడ్స్ తెచ్చిందని, ఏళ్లుగాప్రాణ త్యాగాలు చేసిసాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దు చేయడం సిగ్గు చేటని సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు అనుబంధం) వాంకిడి ప్రాజెక్టు 2వ, మహాసభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, నయా ఉదారవాద ఆర్థిక విధానాలు రద్దు చేయాలన్నారు.అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం చెల్లించకుండా వ్యక్తి చాకిరి చేయిస్తున్నాయని ఆరోపించారు.కనీస వేతనం 26,000 ఇవ్వాలని జులై 9న జరుగుదేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని తెలిపారు.అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల తో పాటు అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికులు ఈ సమ్మెలో పాల్గోనాలని పిలుపునిచ్చారు.10 కేంద్ర ట్రేడ్ యూనియన్‌లు, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు ఈ సమ్మెకు పిలుపు నిచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా గౌరవ అధ్యక్షురాలు ఉమాదేవి, సిఐటియు మండల కన్వీనర్ కుటికెల ఆనంద్‌రావు,వీణ,కవిత,రాధ,అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

### వాంకిడి ప్రాజెక్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక

సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వాంకిడి ప్రాజెక్టు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రాజెక్టు అధ్యక్షులుగా.రాదా ప్రధాన కార్యదర్శిగా .సువర్ణ కోశాధికారిగా. జోతికల ఉపాధ్యక్షులుగా శంకరమ్మ.ఇందిరా,కవిత.,సహాయ కార్యదర్శులుగా. ఛాయ,మీరా. అనసూయ.మంజుల. 19 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.





# పోల్ టాక్స్ నూతన విధానాన్ని రద్దు చేయాలని వినతి



**జననినాదం,ఆసిఫాబాద్ 16:** నూతనంగా అమలుపరుస్తున్న పోల్ టాక్స్ విధానాన్ని రద్దు చేయాలని కేబుల్ టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్ల జేఏసీ ముఖ్య సలహాదారులు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ , టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బీజేపీ సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వర్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేష్ థోత్రే, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడాతూ నూతన పోల్స్ టాక్స్ విధానంతో కేబుల్ ఆపరేటర్లకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ వ్యవస్థలో కేబుల్ ఆపరేటర్లు అప్పుల పాలు అవుతూ జీవనం కొనసాగిస్తున్నారని, నూతన పాలసీల ద్వారా వారు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. కేబుల్ వైర్ సవరణ కొరకు సమయం ఇవ్వాలని, కేబుల్ ఆపరేటర్లకు క్యాటగిరి 1 క్రింద గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేబుల్ ఆపరేటర్లకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించి కేబుల్ ఆపరేటర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేబుల్ టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్ల జేఏసీ సలహాదారుడు మనోహర్, జేఏసీ కన్వీనర్ సాజిద్ , కో కన్వీనర్ జుంగోని అశోక్ గౌడ్ , సభ్యులు, చారి, దాసరి రాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో చర్యలు



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 16:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన చింతకుంట్ల పోషం సారంగపల్లి గ్రామ శివారులో తన తండ్రి పేరిట గల భూమిని సర్వే చేయించి భూ భారతి ఆన్ లైన్ రికార్డులలో తన పేరు నమోదు చేసి పట్టాదారు వాస పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన నీరటి మల్లేష్ తన తల్లి లేబర్ కార్డు కలిగి ఉండి అనారోగ్య కారణంగా మరణించిందని, తన తల్లికి సంబంధించిన ఉపాధి కూలీ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన ముల్కల్ల ప్రభాకర్ కొనకల్ గ్రామ శివారులోని ఊర చెరువు భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం రామారావు పేట గ్రామానికి చెందిన నూతి శ్రీహరి తనకు సదరం మెడికల్ సర్టిఫికెట్ ఇప్పించి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామానికి చెందిన లగిశెట్టి కమలాకర్ తనకు వారసత్వంగా సంక్రమించిన గ్రామ శివారులోని భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నందున భూమి కొలతలు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన పరకాల అపర్ణ కె.కె. ఓపెన్ కాస్ట్ లో ఆర్ అండ్ ఆర్ దుబ్బగూడెం, పెద్దనపల్లి శివారులో నిర్వాసితులకు కేటాయించిన ప్లాటు, ప్యాకేజీలో అర్హత గల తనకు వర్తింపజేయలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్దు గ్రామానికి చెందిన మేడం వజ్రమ్మ ఒంటరి మహిళ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 16:** ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగాను కొంత సమయం కేటాయించుకోవాలని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాసావు, హరికృష్ణ, అధికారులతో కలిసి ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరు నిత్యం యోగా కొరకు కొంత సమయం కేటాయించుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య శాలలు, ఆసుపత్రులలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం "ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగా" అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, జిల్లాలో నిర్వహించే యోగా దినోత్సవంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ వైద్యాధికారి డా,,పద్మజ, వైద్యాధికారులు, డా,,మేఘన, ప్రోగ్రాం అధికారి కృపాబాయి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం పీఎంజూగాపథకం

**ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి**



**జననినాదం,తిర్యాణి 16:** గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జనజాతీయ గ్రామీణ ఉత్కర్స్ అభియాన్‌బిపథకం ద్వారా గిరిజనులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి తెలిపారు. తిర్యాణి మండలంలోని దేవాయిగూడ గ్రామంలో జరిగిన సమావేశం పాల్గన్నారు. ధర్తి అభా భగవాన్ బిర్స ముండా గారి 150వ జయంతి వేడుకలు పురస్కరించుకొని గిరిజన గౌరవ దినోత్సవ సమారోహం, మరియు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని 102 గిరిజన గ్రామాల్లో అభివృద్ధి కోసం ఈ పథకం ప్రారంభించారు. ఈసందర్బంగా సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గిరిజనులుకు ఆధార్ మరియు ఆయుష్మాన్ భారత్. అన్ని రకాల మౌళిక సదుపాయాలు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజలకు వారికి దగ్గర్లోనే ఆధార్ క్యాంప్ ను పెట్టి గిరిజన ప్రజలకు పీఎం జూగా కార్యక్రమం లో భాగంగా ఆధార్ కార్డ్ ఆయుష్మాన్ ఆరోగ్యకార్డ్ కులం ధ్రువీకరణ పత్రం కిసాన్ క్రెడిట్ కార్డ్స్, జన్‌ధన్ అకౌంట్. తదితర లాభాలు చేకూర్చాడానికి అన్ని సౌకర్యాలు తో క్యాంప్ నిర్వహించడం జరుగుతుందిని తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రారంభం నుండి పీఎం జూగా కార్డులను గిరిజనులకు అందించి,చైతన్య పరచాలని జిల్లా పాలనాధికారి మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉట్నూర్ పర్యవేక్షణలో అభియాన్ పథక సర్వే నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని గిరిజనులైన 102 హాబిటేషన్లను గుర్తించామన్నారు. ఈ హాబిటేషన్లలో మౌలిక వసతులు మరియు సంక్షేమ అభివఅద్ధి పథకాల అమలు చేయనున్నట్లు తెలిపారుబిలి. ఆదివాసి గిరిజన హాబిడేషన్లకు ఆయా సంబంధిత శాఖ ద్వారా వైద్య ,విద్య మరియు విద్యుత్తు గఅహ వసతి,రక్షిత మంచినీరు, రహదారి, మొబైల్ వైద్య సదుపాయాల తోపాటు జనాభా నిష్పత్తి ప్రకారం ఆయా హాబిటేషన్లలో సమీకఅత భవనం నిర్మించిబిలి వైద్య విద్య అంగన్వాడి మహిళా శిశు సంక్షేమ, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అమలుపరచుటకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఈ హాబిటేషన్లలో సంక్షేమ పథకాలతో పాటు మొబైల్ కనెక్టివిటీ తదితర సంక్షేమ అభివఅద్ధి పథకాలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అమలు పరచుటకు శ్రీకారం చుట్టినట్టు ఆమె వివరించారు. కార్యక్రమం లో ఎస్ సి ఆర్ పి యశ్వంత్ రావ్, వెటర్నరీ అసిస్టెంట్ సురేష్. పంచాయతీ కార్యదర్శి తిరుపతి, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి పర్యటన జయప్రదం చేయండి: ఎమ్మెల్యే గండ్ర





జయశంకర్ భూపాలపల్లి, జూన్ 16: ఈనెల 17 మంగళవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని, పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మంగళవారం రోజున ఉదయం పది గంటలకు నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామ శివారులో రూ.200 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మంజూరునగర్ 8 ఇంక్లైన్ రోడ్డులో చర్చి ఎదురుగా ఉన్నటువంటి మైదానంలో మంజూరునగర్(భూపాలపల్లి), ధర్మరావుపేట(గణపురం మండలం), నవాబుపేట(చిట్యాల మండలం) గ్రామాలల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని జెన్కో లో సింగరేణి మరియు జెన్కో అధికారులతో వేరువేరుగా నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మొరంచపల్లి గ్రామం నుండి మంజూరునగర్ లోని సభావేదిక వరకు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాల ర్యాలీ ఉంటుందని, ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. మంజూరునగర్ లోని సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే..ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం అనంతరం మంజూరునగర్ లోని సభా ప్రాంగాణాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సింగరేణి, జెన్కో, పోలీసు, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# 20న తెలంగాణ బంద్...

వరంగల్, జూన్ 16, : భారతదేశంలో మావోయిస్టుల ఉనికిని పూర్తిగా అంతమొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలతో సమన్వయంతో ముందుకు సాగుతోంది. ఈ వ్యూహంలో భాగంగా.. ఇటీవల కాలంలో 'ఆపరేషన్ కగార్'పేరుతో అటవీ ప్రాంతాల్లో తీవ్రమైన గాలింపు చర్యలు చేపట్టి, మావోయిస్టులను అణచివేసే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే వందల సంఖ్యలో మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో మరణించారు. వీరిలో దశాబ్దాలుగా పార్టీలో కీలక భూమిక పోషించిన నాయకులు కూడా ఉన్నారు. కేంద్ర బలగాల ఈ చర్యలను మానవ హక్కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. శాంతియుత చర్చలకు పిలుపునిస్తు న్నాయి. అయినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం వెనకడుగు వేయకుండా.. మావోయిస్టుల ఏరివేతనే తమ ప్రధాన లక్ష్యంగా కొనసాగిస్తోంది. 'ఆపరేషన్ కగార్' అనేది మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో వారినిబలహీనపరచడానికి, వారి కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నేతృత్వంలో చేపట్టిన ఒక సమగ్ర సైనిక చర్య. ఈ ఆపరేషన్‌లో సీఆర్‌పీఎఫ్, గ్రేహౌండ్స్ వంటి ప్రత్యేక బలగాలు, రాష్ట్రపోలీసు దళాలు కలిసి పనిచేస్తాయి. దట్టమైన అటవీ ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాలను జల్లెడ పట్టి, మావోయిస్టుల స్థావరాలను ధ్వంసం చేయడం, వారి సరఫరా మార్గాలను తెగ్గొట్టడం ఈ ఆపరేషన్ ముఖ్యలక్ష్యాలు. మావోయిస్టుల వ్యూహాలకు అనుగుణంగా, గెరిల్లా తరహా పోరాటంలో నిష్ణాతులైన బలగాలతో ఈ ఆపరేషన్ చేపడతారు. మావోయిస్టుల హింసాత్మక చర్యల వల్ల సాధారణ ప్రజలు, గిరిజనులు పడుతున్నకష్టాలకు ముగింపు పలకడమే ఈ ఆపరేషన్ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. అయితే.. ఈ ఆపరేషన్ల సమయంలో అమాయకులు కూడా బలవుతున్నారని.. సరైన న్యాయ ప్రక్రియ పాటించడం లేదని మానవ హక్కులసంఘాలు విమర్శిస్తున్నాయి.. శాంతియుత పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాయి. 'ఆపరేషన్ కగార్'ను తీవ్రంగా ఖండిస్తూ.. దానికి నిరసనగా మావోయిస్టులు ప్రతిస్పందించారు.

ఈ నెల 20వ తేదీన తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా బంద్‌కు పిలుపునిచ్చారు. 'తెలుగు రాష్ట్రాల బంద్‌కు ప్రజలు సహకారం అందించి, విజయవంతం చేయాలని' కోరుతూ మావోయిస్టు నేత జగన్ పేరుతో ఒక లేఖనువిడుదల చేశారు. ఈ లేఖలో తమ డిమాండ్లను, ఆపరేషన్‌పై తమ వ్యతిరేకతను తెలియజేశారు. మావోయిస్టు నేతలు బంద్‌కు పిలుపునివ్వడంతో.. భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఏఓబీ (ఆంధ్ర-ఒడిశాసరిహద్దు), తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులతో పాటు అటవీ, ఏజెన్సీ ప్రాంతాల్లో భద్రతను గణనీయంగా ముమ్మరం చేశారు. ప్రధాన రహదారులపై, సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ఇరువైపులా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగాతనిఖీ చేస్తున్నారు. మావోయిస్టులు బంద్ సమయంలో విధ్వంసక చర్యలకు పాల్పడే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించిన నేపథ్యంలో.. బలగాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ప్రజల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఇది స్థానిక జనజీవనంపై, వ్యాపార కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది

# వివేకవంతంగా సాగాలి !

తిరుమల, : ధర్మ పక్షపాతులైన పాండవుల శక్తిని గ్రహించక, అహంకరించి దుర్యోధనుడు అనుజులతో సహా పతనమైపోయాడు. ధర్మస్వరూపుడు శ్రీరాముడి శక్తిని గ్రహించలేని మూర్ఖుడు దశకంఠుడు రావణుడు నిహతుడైపోయాడు. గోపికల మనసులను చదివిన కృష్ణ పరమాత్మ వారికి తోడునీడై ఆదుకున్నాడు. మనిషిని చూడ్డానికి కళ్లు చాలు, కనిపించనిదాన్ని చూడటానికి వివేకం కావాలి. ఇతరులను అర్థం చేసుకోలేనివాడు సమాజంలో జీవించలేడు. మనకు ఆపదలు వచ్చినప్పుడే అసలైన బంధువులు, మిత్రులు, హితైషులు ఎవరో తెలుస్తుంది. విశ్వసనీయుడని సాటి మనిషిని గ్రహించగలిగితే, ఆనందం మనకు నీడలా వెన్నంటే ఉంటుంది. మనతో కలిసి నవ్విన మనిషిని మరిచిపోవచ్చు, కానీ కష్టకాలంలో మనతో కలిసి దుఃఖించే మనిషిని మాత్రం మరచిపోకూడదు. అహంకారంతో దుర్యోధనుడు అనుజులతో సహా పతనమైపోయాడు. అతని అహంకారమే అతడిని అంతమొందించింది. రాజ్యంమీద ఆశ అతడిని సర్వనాశనం చేసింది. ధర్మస్వరూపుడు శ్రీరాముడి శక్తిని గ్రహించలేని మూర్ఖుడు దశకంఠుడు రావణుడు నిహతుడైపోయాడు. గోపికల మనసులను చదివిన కృష్ణ పరమాత్మ వారికి తోడునీడై ఆదుకున్నాడు. మనిషిని చూడ్డానికి కళ్లు చాలు, కనిపించనిదాన్ని చూడటానికి వివేకం కావాలి. ఇతరులను అర్థం చేసుకోలేనివాడు సమాజంలో జీవించలేడు. మనకు ఆపదలు వచ్చినప్పుడే అసలైన బంధువులు, మిత్రులు, హితైషులు ఎవరో తెలుస్తుంది. విశ్వసనీయుడని సాటి మనిషిని గ్రహించగలిగితే, ఆనందం మనకు నీడలా వెన్నంటే ఉంటుంది. మనతో కలిసి నవ్విన మనిషిని మరిచిపోవచ్చు, కానీ కష్టకాలంలో మనతో కలిసి దుఃఖించే మనిషిని మాత్రం మరచిపోకూడదు. రాజకీయాల్లోనూ పాలకులు మన పూర్వీకులను గుర్తెరిగి పాలన సాగించాలి. ప్రజలను విస్మరించిన నాడు దుర్యోధనుడు,దశకంఠుడికి పట్టిన గతే పడుతుంది.

# రైతులకు అండగా ప్రభుత్వం

హైదరాబాద్, :తెలంణ వ్యవసాయం గాడిన పడుతోంది. అన్నదాతకు అన్ని విధాలుగా అండ దొరికిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ముందుకు నడిపించేదిగా ఉంటోంది. తెలంగాణ దేశానికి రైస్‌బౌల్‌గా మారిందని ఇటీవలే మంత్రి తుమ్మల ప్రకటించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇంకా రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మృగశిర ప్రవేశించి మళ్లీ నాట్లు పడుతున్న వేళ ఇంకా ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదు. అయితే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగినా ఇంకా ధాన్యం వస్తూనే ఉంది. ఇదంతా కూడా పెరిగిన ధాన్యం దిగబడులకు నిదర్శనంగా చూడాలి. వ్యవసాయాభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ఇటీవల వరి సదస్సులో మంత్రి చేసిన ప్రకటన ఇందుకు నిదర్శనంగా చూడాలి. ఉచిత విద్యుత్ వంటి చర్యలు ధాన్యం దిగుబడులకు నిదర్శనంగా చూడాలి. అయితే ధాన్యం చేతికొచ్చే సమయంలో కొనుగోళ్లలో గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. సిఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ఉన్న ప్రేమ, వ్యవసాయం పట్ల ఉన్న అవగాహన వల్ల తెలంగాణ రైతాంగానికి మంచిరోజులు రానున్నాయి. అప్పుడే తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికి ఆదర్శంగా మారుతుంది. ఇప్పటికే రైతులకోసం పలు కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం రైతు పండించిన పంటకు మద్దతు ధర దక్కేందుకు వీలుగా వ్యవసాయ విధానాన్ని రూపొందించి ముందుకు సాగాలి. వ్యవసాయంలో లాభాలు రావాలంటే ప్రధానంగా కరెంట్, నీళ్ళు, రైతుకు దన్నుగా నిలువడం, వారిలో మేమున్నామనే ధైర్యాన్ని వ్వడం అవసరం. ఇటీవల ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని కొన్ని చోట్ల ఆందోళనలు కూడా జరిగాయి. దేశానికే అన్నం పెట్టే స్థితికి తెలంగాణ చేరిందన్న ప్రచారం కన్నా..రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్న పరిస్థితి రావాలి. పండించిన పంటలకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉంటే మరీ మంచిది. అందరూ ఒకే పంట వేయడంతో డిమాండ్ లేక పంటకు సరైన ధర రాదు. రైతు తన భూమిలో వివిధ రకాల పంటలు వేసినట్లయితే డిమాండ్ పెరిగి ధరకూడా ఎక్కువ వస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. పంటవార్పిడి నియంత్రిత పద్ధతిలో పంటలు సాగుచేసేందుకు పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలి. రైతుకు అండగా రాష్ట్రస్థాయి వరకు అనేక రకాలుగా రైతులకు భరోసా ఇచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలి.

# ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించిన ప్రణవ్

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్**

**ధర్మరాజ్ పల్లి గ్రామంలో లబ్ధిదారుల సంతోషం,భావోద్వేగం**

**ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు**



హుజురాబాద్ : జూన్ 16: పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం నాడు హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. తదుపరి పైలెట్ ప్రాజెక్టుగా ధర్మరాజ్ పల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో లబ్ధిదారులు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు ప్రభుత్వం ఇళ్ళు ఇచ్చి ఆదుకుందని అన్నారు. గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మాటఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం పట్టాను అందజేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. పదేళ్లుగా ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజు రాబాద్ మండల నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# మళ్లీ వెయిటింగ్...

హైదరబాద్, జూన్ 16, : తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ జరిగిన తర్వాత ఏదో జరుగుతుందని అందరూ అనుకున్నారు. అలా ఆశించిన వారికి నిరాశ మిగిలింది. కానీ గతం కంటే భిన్నంగా ఈసారి మంత్రివర్గ విస్తరణ జరిగి వారం రోజుల గడుస్తున్నా అసంతృప్తి పెద్దగా లేదు. దాదాపు రెండేళ్ల తర్వాత జరిగిన మంత్రి వర్గ విస్తరణ జరిగితే పెద్దయెత్తున అసంతృప్తి చెలరేగుతుందని అందరూ భావించారు. మంత్రి పదవులు కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో పాటు ఇంకా ఆరు మంత్రి పదవులు భర్తీ చేయాల్సి ఉండటంతో అందరూ ఆశలు పెంచుకున్నారు. సామాజిక కోణంలోనూ, ప్రాంతాల వారీగా, జిల్లాల వారీగా తమకు అవకాశం లభిస్తుందని చాలా మంది అనుకున్నారు. విస్తరణ జరిపితే అసంతృప్తి జ్వాలలు పెరుగుతాయని అంచాన వేసారంటున్నారు. అందుకే హైకమాండ్ కూడా ఇంతకాలం వాయిదా వేసుకుంటూ వస్తుంది. అయితే హైకమాండ్ తెలివిగా మూడు పోస్టులను మాత్రమే భర్తీ చేసింది. అదీ రెండు సామాజికవర్గాలకు చెందిన వారిని మాత్రమే ఎంపిక చేసింది. ఎస్సీ మాల సామాజికవర్గం నుంచి గడ్డం వెంకటస్వామిని ఎంపిక చేసింది. ఈయనతో పాటు అదే జిల్లాకు చెందిన సీనియర్ నేత ప్రేమ్ సాగర్ రావు తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుకున్నప్పటికీ ఆయనకు లభించలేదు. కానీ ప్రేమ్ సాగర్ రావును తర్వాత కాంగ్రెస్ అగ్రనేతలు మాట్లాడి ఆయనకు నచ్చ చెప్పారు. తన నియోజకవర్గానికి తానే రాజు.. తానే మంత్రి అనిచెప్పి కార్యకర్తలకు సర్దిచెప్పారు. దీంతో తాను పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని ప్రకటించారు. హైకమాండ్ నిర్ణయాన్ని శిరసావహిస్తామని ప్రేమ్ సాగర్ రావు ప్రకటించి ప్రత్యర్థుల ఆశలపై ఆయన నీళ్లు చల్లారు. దీంతో ఆదిలాబాద్ జిల్లాలో అసంతృప్తి లేనట్లే అనుకోవాలి. ఇక నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్ రెడ్డి సీనియర్ నేత ఆయన తనకు కేబినెట్ లో అవకాశం కల్పించాలని కోరారు. నిజామాబాద్ జిల్లా నుంచి కేబినెట్ లో ఎవరికీ ప్రాతినిధ్యం లేకపోవడంతో తనకు అవకాశం కల్పిస్తారని భావించారు. ఇక మునుగోడు ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. తనకు హోం మంత్రి కావాలంటూ ఆయన కామెంట్స్ కూడా గతంలో చేశారు. జానారెడ్డి తన మంత్రి పదవికి అడ్డంపడ్డాడని కూడా గతంలో వ్యాఖ్యానించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ విస్తరణ తర్వాత మంత్రి పదవి శాశ్వతం కాదని, ఎమ్మెల్యే అంతకు మించిందని అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కొంత అసంతృప్తికి లోనైనా మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడటంతోఆయనకూడా సెట్ అయ్యారు. ఇలా కాంగ్రెస్ లో అసంతృప్తి పెరుగుతుందని ఆశించిన వారికి ఆశాభంగమే మిగిలిందని చెప్పాలి. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత మిగిలిన మూడు పోస్టులను భర్తీ చేస్తామని చెప్పడంతో వెయిట్ చేయడానికే నేతలు సిద్ధమయ్యారు తప్ప గీత దాటాలని ఎవరూ అనుకోవడం లేదు.


# ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించిన ప్రణవ్

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్**

**ధర్మరాజ్ పల్లి గ్రామంలో లబ్ధిదారుల సంతోషం,భావోద్వేగం**

**ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు**





హుజురాబాద్ : జూన్ 16పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం నాడు హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. తదుపరి పైలెట్ ప్రాజెక్టుగా ధర్మరాజ్ పల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో లబ్ధిదారులు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు ప్రభుత్వం ఇళ్ళు ఇచ్చి ఆదుకుందని అన్నారు. గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మాటఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం పట్టాను అందజేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.. పదేళ్లుగా ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజు రాబాద్ మండల నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# విమర్శలకు కేంద్రబిందువుగా ట్రంప్ పాలనా విధానాలు




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనా విధానాలు మరోసారి విమర్శలకు కేంద్రబిందువుగా మారాయి. ప్రభుత్వ యంత్రాంగాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ, తనకు వ్యతిరేకమైన వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారన్న ఆరోపణలు ట్రంప్‌పై బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో ఆయన విభేదాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ట్రంప్ వ్యక్తిగత రాగద్వేషాలను పాలనా విధానంగా మలచుకుంటున్నారని, ఇది అమెరికా ప్రజాస్వామ్యానికి ముప్పు తెచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య సంబంధాలు ఒకప్పుడు ఆహ్లాదకరంగా ఉండేవి. 2016 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం తర్వాత, మస్క్ ఆయన ఆర్థిక సలహా మండలిలో చేరారు. అయితే, పారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మస్క్ ఆ పదవికి రాజీనామా చేశారు. 2022లో ట్రంప్ రాజకీయ జీవితం నుంచి తప్పుకోవాలని మస్క్ సూచించినప్పటికీ, 2024 ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయం కోసం 25 కోట్ల డాలర్లు విరాళంగా ఇచ్చి ట్రంప్‌కు మద్దతు పలికారు. అయినప్పటికీ, వ్యాపార, రాజకీయ అవసరాలతో ప్రారంభమైన ఈ బంధం ఇప్పుడు విడిపోయే దశకు చేరింది. ట్రంప్, మస్క్ సంస్థలకు ఇచ్చిన ప్రభుత్వ రాయితీలు, కాంట్రాక్టులను రద్దు చేస్తానని బెదిరించడం ఈ విభేదాలను మరింత తీవ్రతరం చేసింది. మస్క్ నేతృత్వంలోని స్పేస్‌ఎక్స్, అమెరికా అంతరిక్ష పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తోంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వ్యోమగాములను, ఆహారం, పరికరాలను తరలించేందుకు స్పేస్‌ఎక్స్ యొక్క డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌పై నాసా ఎక్కువగా ఆధారపడుతోంది. గత ఎనిమిదేళ్లలో స్పేస్‌ఎక్స్‌కు 2,000 కోట్ల డాలర్లకు పైగా ప్రభుత్వ కాంట్రాక్టులు లభించాయి. ట్రంప్ ఈ కాంట్రాక్టులను రద్దు చేస్తే, అమెరికా అంతరిక్ష పరిశోధనలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మస్క్ ఒకవైపు ఈ సేవలను ఉపసంహరించే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, తర్వాత వెనక్కి తగ్గారు. దీనివల్ల ఈ వివాదం మరింత జటిలమైంది. ట్రంప్, మస్క్ మధ్య విభేదాలకు మరో కారణం హరిత ఇంధన విధానాలు. విద్యుత్ వాహనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిధులను కుదించేందుకు ట్రంప్ సర్కారు ప్రతిపాదించిన బిల్లును మస్క్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. టెస్లా ద్వారా విద్యుత్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మస్క్, ఈ విధానాలు తన వ్యాపార లక్ష్యాలకు విఘాతం కలిగిస్తాయని భావిస్తున్నారు. ఈ విషయంలో ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు ఆయన సన్నిహితులకు సైతం ఆమోదయోగ్యంగా లేవని స్పష్టమవుతోంది. ట్రంప్ ఏకపక్ష విధానాలు, వ్యక్తిగత రాగద్వేషాలను పాలనలో ప్రతిబింబించే తీరు అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ సంబంధాల్లో అనిశ్చితిని సృష్టిస్తూ, దేశ ఆర్థిక, విజ్ఞాన రంగాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ట్రంప్ ధోరణులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని, ఇది అమెరికా రాజకీయ వ్యవస్థలో సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు కేవలం వ్యక్తిగత గొడవలుగా మాత్రమే కాక, అమెరికా పాలనా విధానాలు, అంతర్జాతీయ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే సమస్యగా మారాయి. అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ధోరణి, ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వివాదం అమెరికా రాజకీయ, ఆర్థిక భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపనుందో చూడాల్సి ఉంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించినవారిలో ఎలాన్ మస్క్ ఒకరు. అందుకే రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనను డోజ్ కు చీఫ్‌గా నియమించారు. కానీ ప్రభుత్వ ఖర్చులపై ఇరువురి మధ్య అభిప్రాయ భేదాల కారణంగా మస్క్ పదవి నుంచి ఇటీవలే వైదొలిగారు. ఉన్న నాచనలు చేస్తుంటే.. మంత్రులునిర్ణయాలు తీసుకు ంటారని అసహనం వ్యక్తం చేశారు. ఇంతలోనే మస్క్ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో ట్రంప్ పేరు ఉందని ఆరోపించిన మస్క్.. ఎలాంటి ఆధారాలు చూపలేదు. తరువాత ఆ ట్వీట్లను తొలగించారు. ఈ ఆరోపణలపై ట్రంప్ స్పందిస్తూ. "ఇది పాత విషయం. ఎప్‌స్టీన్ లాయర్ కూడా నాకు సంబంధం లేదని ప్రకటించారు"అని అన్నారు. కేవలం తనకుఎప్‌స్టీన్‌తో పరిచయం మాత్రమే ఉందని, తాను అతడితో కలిసి ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాలుపంచుకోలేదని ట్రంప్ కొట్టిపారేశారు.

# టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) జిల్లా సహాయ కార్యదర్శిగా జబ్బార్ ఖాన్



కమాన్ పూర్ జూన్ 16: పెద్దపల్లి జిల్లా టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమాన్ మండలం లో 33 సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో పని చేశారు. పెద్దపల్లి లో జరిగిన టి యు డబ్ల్యూ జే ఎన్నికల్లో జబ్బార్ ఖాన్ ఎన్నికయ్యారు. కాగా ఉమ్మడి జిల్లాలో సుమారు 20కి పైగా యూనియన్ లో సభ్యునిగా కార్యదర్శిగా పనిచేశారు. ఆయన ఎంపిక పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, రంగు సత్యం, ఈ సర్పంచులు ఆకుల ఓదెలు, బొల్లేపల్లి శంకర్ గౌడ్, తాటికొండ శంకర్, తొగరి అన్నపూర్ణ అశోక్, నారగోని సతీష్ గౌడ్, చొక్కా శ్రీనివాస్, వి ఎస్ ఎస్ రాజేష్, ఆడవల చంద్రయ్య, పిడుగు శంకర్, పిడుగు నరసయ్య, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

# అందుబాటులోకి డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లు



హైదరాబాద్, : హైదరాబాద్ వేగంగా విస్తరించే నగరాల్లో దేశంలో ఒకటి. ఎవరు పాలకులున్నప్పటికీ హైదరాబాద్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరు. 1990వ దశకం నుంచి వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరం విస్తీర్ణం కూడా విపరీతంగా పెరిగింది. జనాభా కూడా అదే సమయంలో అంచనాలకు మించి దాటేసింది. హైదరాబాద్ లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలికవసతులు కల్పించాలంటే అధికార పార్టీలకు పెద్ద టాస్క్ అని చెప్పాలి. అన్నింటికీ అనుకూలమైన నగరంతో పాటు కాస్ట్ ఆఫ్ లివింగ్ కూడా తక్కువగా ఉండటంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రజలకు చిరునామాగా మారడంతో హైదరాబాద్ కు రోజురోజుకూ జనం తాకిడి పెరుగుతుంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద పెద్ద అపార్ట్ మెంట్లు కూడా వెలుస్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం ప్రధాన ఆదాయంగా వేలాది మందికి మారింది. ఇక్కడ గజం ధర ఇరవై లక్షలకు పైమాటే వీటిపైనే ఎక్కువ ఫోకస్... అయితే గత కొద్ది రోజుల నుంచి హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కొనుగోలు చేసే వారి సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే డబుల్ బెడ్ రూంఇళ్లకు డిమాండ్ పెరిగింది. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం చేపట్టిన బిల్డర్లు ఆలోచించుకోవాల్సిన పరిస్థితి లేదు. డబుల్ బెడ్ రూం ఇళ్లు చదరపు అడుగులను అనుసరించి ధరలు పలుకుతున్నాయి. ఏరియాను బట్టి ముప్పయి నుంచి ప్రారంభమై అరవై లక్షల రూపాయల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు లభిస్తున్నాయి. అంటే ఒకరకంగా చూసుకుంటే చౌక ధరలకే డబుల్ బెడ్ రూం ఇళ్లు లభిస్తున్నాయి. 2023 సంవత్సరం వరకూ డబుల్ బెడ్ రూం ఇళ్లకంటే ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లకు గిరాకీ ఉండేది. కానీ ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్లకు డిమాండ్ పెరిగిందని రియల్టర్లు చెబుతున్నారు. . ప్రాజెక్టులు పూర్తయినా డబుల్ బెడ్ రూం ఇళు మిగిలి పోవడం లేదని బిల్డర్లు చెబుతున్నారు. ట్రిపుల్ బెడ్ రూం ఇళ్లు కొనుగోలు చేయాలంటే కనీసం ఎనభై లక్షల రూపాయల నుంచి కోటి రూపాయలకుపైగానే వెచ్చించి రావాల్సి ఉండటంతో నివాసం కోసం డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రాధాన్యత పెరిగింది. ఎక్కువ మంది ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళు తున్నారని బిల్డర్లు కూడా అటు వైపు మొగ్గు చూపడంతో ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్లు సరసమైన ధరలకు లభిస్తున్నాయి. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ఎక్కువగా జరుగుతుండటంతో వాటి ధరలను కూడా తగ్గించేందుకు బిల్డర్లు సిద్ధపడుతున్నారు. కనీసం తాము పెట్టిన పెట్టుబడి పైన ఐదు నుంచి పది శాతం లాభం ఉండేలా చూసుకుని విక్రయిస్తున్నారు వాటికే డిమాండ్ అట చదరపు అడుగు లెక్కన... డబుల్ బెడ్ రూం ఇళ్లు 800 చదరపు అడుగుల నుంచి పదిహేను వందల చదరపు అడుగుల వరకూ ఉంటున్నాయి. చదరపు అడుగుకు ఇంత మొత్తం చొప్పున ప్రాంతాన్ని బట్టి బిల్డర్లు వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా కొంపల్లి, మేడ్చల్ ప్రాంతంలో ఎక్కువగా ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. కొంపల్లి ప్రాంతానికి మెట్రో రైలు కూడా వస్తుందని ఇటీవల ప్రభుత్వం ప్రకటించడంతో ఈ ప్రాంతంలో కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది సిద్ధపడుతున్నారు. మరో వైపు హయత్ నగర్ వైపు కూడా ఇలాంటి ఇళ్ల సంఖ్య ఎక్కువగా ఉంది. బోడుప్పల్ ప్రాంతంలో కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ మార్కెట్ స్తబ్దుగా ఉండటంతో డబుల్ బెడ్ రూం ఇళ్లను కొనుగోళ్లపై భారీ ఆఫర్లు ప్రకటిస్తున్నారు. దీంతో వీటికి ఇప్పుడు హైదరాబాద్ నగరంలో గిరాకీ పెరిగింది.

## ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి

తిరుమల: రామడుగు, చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రామడుగు మండల కేంద్రంలో తాటి వనంలోని సమ్మక్క సారక్క వద్ద ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్లలను గోపాలరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ముదిరాజ్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ర శ్రీను పొన్నం మల్లేశం బత్తిని లక్ష్మణ్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ గౌడ కుల పెద్దలు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 18 ప్లాట్లు 142 కోట్లు...కాసులే.. కాసులు

హైదరాబాద్,: తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించిందనే రాజకీయ కథనం వెలుగులోకి వచ్చింది. అయితే, ఖఙఊ వంటి కీలక ప్రాంతాల్లో ఇటీవలి లావాదేవీలు ఈ కథనాన్ని ఖండిస్తున్నాయి. తెలంగాణ హౌసింగ్ బోర్డు నిర్వహించిన తాజా వేలం ఫలితాలు, నగరంలో రియల్ ఎస్టేట్ డిమాండ్ ఇప్పటికీ బలంగా ఉందని స్పష్టం చేస్తున్నాయి. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ ఫేజ్ 7లో 18 ఓపెన్ ప్లాట్ల వేలం ద్వారా తెలంగాణ హౌసింగ్ బోర్డు రూ.142.78 కోట్ల ఆదాయాన్ని సాధించింది. ఈ వేలంలో చదరపు గజానికి సగటు ధర రూ.2.38 లక్షలుగా నమోదైంది, అత్యధిక బిడ్ రూ.2.98 లక్షల చొప్పున ప్లాట్ నంబర్ 22కి లభించింది. 84 మంది బిడ్డర్లు పాల్గొనడం, ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్‌పై ఆసక్తి ఎంత ఉందో తెలియజేస్తోంది. 198 నుంచి 987 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్లాట్లు, హైదరాబాద్‌లో భూమి ధరలు ఇప్పటికీ గణనీయమైన డిమాండ్‌లో ఉన్నాయని సూచిస్తున్నాయి. కేపీహెచ్‌బీతోపాటు, కోకాపేట, శంకర్‌పల్లి, తెల్లాపూర్ వంటి హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోనూ గణనీయమైన రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతాల్లో కొత్త ప్రాజెక్టులు, పెట్టుబడులు, కొనుగోళ్లు మార్కెట్ బలాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ డేటా ఆధారంగా, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించినట్లు చెప్పే కథనం నిజానికి ఆధార రహితంగా కనిపిస్తోంది. అధిక డిమాండ్, పోటీ: ఖఙఊ వేలంలో 84 మంది బిడ్డర్ల భాగస్వామ్యం, నగరంలో భూమి కోసం ఉన్న డిమాండ్‌ను స్పష్టం చేస్తుంది. చదరపు గజానికి రూ.2.98 లక్షల వంటి రికార్డు ధరలు, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను పెట్టుబడిగా చూసే ఆసక్తిని సూచిస్తున్నాయి. శివారు ప్రాంతాల అభివృద్ధి: కోకాపేట, తెల్లాపూర్ వంటి ప్రాంతాలు ఐటీ హబ్‌లు, వాణిజ్య కేంద్రాలకు సమీపంలో ఉండటం వల్ల ఆకర్షణీయంగా మారాయి. ఈ ప్రాంతాల్లో కొత్త రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు మార్కెట్‌ను మరింత బలోపేతం చేస్తున్నాయి. రాజకీయ కథనాలపై అనుమానం: రియల్ ఎస్టేట్ మందగించిందనే వాదనలు రాజకీయ ఉద్దేశాలతో కూడినవిగా కనిపిస్తున్నాయి. కేపీహెచ్‌బీ వంటి లావాదేవీలు, ఈ కథనాలను తోసిపుచ్చే ఆధారాలను అందిస్తున్నాయి. కేపీహెచ్‌బీలో జరిగిన రికార్డు స్థాయి వేలం, ఇతర ప్రాంతాల్లో కొనసాగుతున్న లావాదేవీలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇప్పటికీ బలమైన డిమాండ్‌లో ఉందని స్పష్టం చేస్తున్నాయి. రాజకీయ కథనాలు మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేయలేదని ఈ డేటా సూచిస్తోంది. పెట్టుబడిదారులు, కొనుగోలుదారులు హైదరాబాద్‌ను ఇప్పటికీ లాభదాయకమైన రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా చూస్తున్నారు.

# వన్ ఇయర్ లో ఏం చేశారంటే..?

విజయవాడ, జూన్ 16: ఏపీలో కూటమి అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టింది.. రాజధాని అమరావతి, పోలవరం, రోడ్లకు మరమ్మతులతో పాటుగా సూపర్ సిక్స్‌లో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తోంది. పింఛన్ డబ్బుల్ని రూ.4వేలకు పెంచారు.. డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీలకు నిధులు, గ్రామాల్లో రోడ్లు, రైతులకు సాయం, ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. రాజధాని అమరావతి పనులు మళ్లీ మొదలయ్యాయి.. కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి రూ.990 కోట్ల నిధులు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 4 వేల కిలోమీటర్ల రోడ్లు వేసింది. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 13,218 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 20 వేలకు పైగా గ్రామీణ పేదలకు మినీ గోకులాలు నిర్మించారు. పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో 20 వేల నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లాలో రూ.1.85 లక్షల కోట్లతో ఔఖఇ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, శ్రీసిటీలో రూ.5 వేల కోట్లతో ఒఐ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, రూ.65 వేల కోట్లతో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, అనకాపల్లిలో రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నంలో రూ.96,862 కోట్లతో ఃఅఇఃః రిఫైనరీ, రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఓఒఇ పార్కులు ఏర్పాటు దిశగా అడుగులువడుతున్నాయి. ఇలా భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఎన్డీఏలో టీడీపీ ముఖ్యమైన భాగస్వామిగా ఉండటంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేస్తోంది. చంద్రబాబు నాయుడు ఈ అవకాశాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం మార్గాగా ఉపయోగించుకుంటున్నారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11,400 కోట్లు సాధించారు. ఒర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలకు కేంద్రం రూ.5 వేల కోట్లు ఇచ్చింది. విశాఖకు రైల్వే జోన్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు మొదలయ్యేలా చూసింది. రూ.72 వేల కోట్ల పైగా ప్రాజెక్టులు, రూ.70 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టు పనులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రూ.2245 కోట్లతో అమరావతికి 57 కిలోమీటర్ల రైల్వే లైన్ మంజూరు చేసింది. మిగిలిన పథకాల విషయానికి వస్తే.. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తోంది. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశారు.. మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించారు.. 21 ప్రధాన దేవాలయాల్లో నిత్య అన్నదాన పథకాన్ని తీసుకొచ్చారు. ఈ నెలలోనే "అన్నదాత సుఖీభవ" పథకాన్ని కూడా అమలు చేయనున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చారు. ఇవాళ "తల్లికి వందనం" నిధులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలులోకి రానుంది. అంతేకాదు చిప్రజీబింజూజా గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 350 రకాల సేవలు అందిస్తున్నారు. దేవాలయాల్లో నాయి బ్రాహ్మణుల వేతనాలను రూ.25 వేలకు పెంపు.. చేనేతలకు ఊూ ఎత్తివేశారు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించారు.. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. వీటితో పాటుగా టీచర్లకు మేలు చేసేలా 117 జీవో రద్దు చేయడంతో పాటు యాప్ ల భారం తగ్గించారు. ఉద్యోగులకు ఏడాది కాలంలో రూ.7500 కోట్లు విడుదల చేశారు. . అంగన్వాడీలు, ఆశాలకు రూ.1.5 లక్షల మేర లాభం చేకూరేలా గ్రాట్యుటీ అమలు చేశారు. పోలీసులకు రూ.213 కోట్ల సరెండర్ లీవుల సొమ్ము విడుదల చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 5 చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తున్నారు. విశాఖలో ఙఊఖ ఒప్పందం చేసుకుని స్థలం కేటాయించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీకి భూములు కేటాయించారు. ఇలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారు. ఎలాగైనా 2029 నాటికి అమరావతి, పోలవరం ప్రాజెక్టును ఓ కొలిక్కి తీసుకురావాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. కేంద్రం సహకారంతో వచ్చే నాలుగేళ్లు అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తామంటోంది కూటమి ప్రభుత్వం. ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి నిధుల సమస్య వెంటాడుతుండగా.. కేంద్రం సహకారంతో ముందుకు సాగుతామంటున్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరో వైపు అభివృద్ధిని కొనసాగించాలంటే అంత ఆషామాషీ కాదు.. వచ్చే నాలుగేళ్ళ ఎన్నో సవాళ్లు ఎదురవ్వడం ఖాయమనే చెప్పాలి. మరి చంద్రబాబు తనకు ఉన్న అనుభవంతో ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# దసరా నుంచి మెట్రో పనులు షురూ...



విశాఖపట్టణం, జూన్ 16,: విశాఖ మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ ఏడాది అక్టోబర్‌లో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే కీలక ముందడుగు పడింది. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ అధికారులు, మెట్రో రైలు అధికారులు విశాఖలో పర్యటించారు. మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. మూడు కారిడార్లతో 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డీపీఆర్ రూపొందించిన సంగతి తెలిసిందే.విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం నిర్దేశించిన ప్రాంతాలను ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు, మెట్రో రైల్ అధికారులు సోమవారం పరిశీలించారు. అనంతరం.. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు గురించి కీలక వివరాలు వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును 46.22 కి.మీ మేరకు నిర్మించనున్నట్లు తెలిపారు. విశాఖ మెట్రోలో మొత్తం 42 స్టేషన్లు ఉంటాయని వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి దశ కోసం రూ.11000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి వెల్లడించారు. కొమ్మాది నుంచి కూర్మన్నపాలెం వరకూ.. మెట్రో స్టేషన్ల కోసం నిర్దేశించిన ప్రాంతాలను పరిశీలించినట్లు వెల్లడించారు.మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజక్టు నిర్మాణ పనులను అక్టోబర్ నుంచి ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇదే విషయాన్ని ఇటీవల వెల్లడించారు. విశాఖ మెట్రో పనులను అక్టోబరులో ప్రారంభిస్తామని.. డబుల్ డెక్కర్ విధానంలో నిర్మించేలా డీపీఆర్ రూపొందించినట్లు నారాయణ ఇటీవల వివరించారు. మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు కన్సల్టెన్సీ నియామకం కోసం.. అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ ఏప్రిల్ నెలాఖరులో బిడ్లను కూడా ఆహ్వానించిందిమరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును మూడు కారిడార్లలో నిర్మించాలని డీపీఆర్ రూపొందించారు. మొదటి దశలో మూడు కారిడార్లలో ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 46.22 కి.మీ. మేరకు 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదించారు. విశాఖ స్టీల్ ప్లాంటు–కొమ్మాది కూడలి వరకు ఒక కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్ 34.40 కి.మీ మేర ఉండనుంది. ఈ కారిడార్‌లో 29 మెట్రోస్టేషన్లు ప్రతిపాదించారు. అలాగే గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు వరకు రెండో కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ కారిడార్‌లో 5.07 కి.మీ.లలో 6 స్టేషన్లు ఉండనున్నాయి. తాటిచెట్లపాలెం – చినవాల్తేరు 6.75 కిలోమీటర్ల మేరకు మూడో కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్‌లో 7 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి.అలాగే విశాఖ మెట్రో ప్రాజెక్టులో ఐదు ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు కూడా ఉండనున్నాయి. రెండు, మూడు ప్రాంతాలను కలుపుతూ ఐదు చోట్ల ఈ ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్ఏడీ కూడలి, తాటిచెట్లపాలెం, గురుద్వారా కూడలి, మద్దిలపాలెం, హనుమంతువాక కూడలి వద్ద ఈ సమీకృత మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇక విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కోసం కేంద్రం అందించే సహకారంతో పాటుగా.. బ్యాంకుల నుంచి రుణం సేకరించనున్నారు. ఆందులో భాగంగానే ఏడీబీ ప్రతినిధులు సోమవారం విశాఖలో పర్యటించారు.

# మమ్మల్ని మరింత క్షోభకు గురిచేయకండి



## ఎయిరిండియా ప్రమాద బాధిత కుటుంబం

అహ్మదాబాద్ : " మమ్మల్ని మరింత క్షోభకు గురిచేయకండి " అంటూ.. ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఎయిరిండియా బాధిత కుటుంబం విజ్ఞప్తి చేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండి యా విమాన ప్రమాదంలో 241 మంది విమాన ప్రయాణికులు, సిబ్బంది మరణించిన సంగతి విదితమే. ప్రమాదంలో తమ వారు ప్రాణాలు కోల్పోయారనే షాక్ నుంచి ఇప్పటికీ వారి కుటుంబ సభ్యులు తేరుకోలేకపోతున్నారు. తమ వారి మృతదేహాల కోసం తిండీ నిద్రా లేకుండా ఘటనా స్థలంలో నాలుగు రోజులుగా పడిగాపులు కాస్తున్నా రు. ఇదిలా ఉండగా మరోవైపు మృతులకు సంబంధించిన ఫొటోలు, పలు వీడియోలను ఉపయోగించుకొని పలువురు ఇన్‌ఫ్లుయెన్సర్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తుండడంతో విసుగు చెందిన మృతుల కుటుంబసభ్యులు ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజస్థాన్‌లోని బాంస్‌వాడకు చెందిన డాక్టర్ కోమి వ్యాస్ భార్యాపిల్లల తో విమాన ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. వారి కుటుంబానికి చెందిన ఫేక్, ఫొటోలను పలువురు నెటిజన్లు, ఇన్‌ఫ్లుయె న్సర్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారని కోమి వ్యాస్ బంధువు కుల్దీప్ భట్‌ఆరోపించారు. లైక్స్,వ్యూస్ కోసం ప్రమాదఘటనకు సంబం ధించిన వీడియోలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.బాధితుల ఆవేదన: "మా కుటుంబానికి వచ్చిన కష్టంతో ఇప్పటికే మేమంతా మానసికంగా కుంగిపోయి ఉన్నాం. మాలాగే మరో 270కి పైగా కుటుంబాలు తమ వారిని కోల్పోయి విచారంలో మునిగిపోయి ఉన్నాయి. కానీ ఇవేవీ పట్టించుకోకుండా కొందరు ఇన్‌ఫ్లుయెన్సర్లు వారి లైక్‌లు, కామెంట్ల కోసం ప్రమాదానికి సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేస్తున్నారు. కోమి కుటుంబం విమానం ఎక్కగానే దిగిన ఫొటో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఆ ఫొటో నుంచి ఏఐ వీడియోలు చేస్తున్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుమార్తె మిరియా (8)కు చెందినదని ఓ మృతదేహం ఫొటోను షేర్ చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆమెకు దహన సంస్కారాలు చేస్తున్నట్లు మరికొన్ని వీడియోలు కూడా పెడుతున్నారు. చిన్నారి శరీరం పూర్తిగా కాలి బూడిదయ్యిందని వదంతులు సృష్టిస్తున్నారు. కోమి పేరుతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు తెరిచి.. వారి ఫొటోలు దుర్వినియోగం చేస్తున్నారు. ఇప్పటివరకు వారి మృతదేహాలు కూడా దొరకకపోవడంతో శోకసంద్రంలో మునిగిపోయి ఉన్నాము. లైకుల కోసం తప్పుడు ప్రచారాలు వ్యాప్తి చేస్తూ.. మమ్మల్ని మరింత క్షోభకు గురిచేయకండి" అని విజ్ఞప్తి చేశారు. గత గురువారం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. టేకాఫ్ అయిన క్షణాల్లోనే విమానాశ్రయానికి సమీపంలో ఉన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కూలిపోవడంతో మొత్తం 274 మంది మృతి చెందారు. రాజస్థాన్ కు చెందిన డాక్టర్ కోమి వ్యాస్ ఇటీవలే లండన్‌కు వెళ్లారు. తన కుటుంబాన్ని కూడా లండన్‌కు తీసుకెళ్లడానికి ప్రమాదం జరగడానికి రెండు రోజుల క్రితమే ఇండియాకు తిరిగివచ్చారు. ఎన్నో ఆశలతో కుటుంబమంతా కలిసి లండన్‌కు బయలుదేరగా ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయారు.

# భక్తుల పాలిట కొంగు బంగారం శుభప్రదుడు శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి

**ధార్మిక , ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి , శ్రీ రామ సాయి దేవాలయము దేవాలయ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ఈనెల 18న**



తిమ్మాపూర్ మండలం16: అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీరామ సాయి , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలను 18 వ తేదీ బుధవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమం , అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ఆలయ అధ్యక్షులు చిందం నరసయ్య తెలిపారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ మహెూత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత కలిగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి .సమస్త భక్తుల పాలిట కొంగు బంగారం మారి శుభప్రదుడు గా నిలిచారు. ప్రధానంగా శ్రీరామ భక్తుడైన ఆంజనేయ స్వామి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మనకు ఎక్కువ భయం వేసిన ఏదైనా జరిగిన వెంటనే శ్రీ ఆంజనేయం, ప్రసన్న ఆంజనేయం అంటూ హనుమంతుని తలుచుకుంటాం. అంజన్నను స్మరిస్తే సకల, భూత , ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి. ముఖ్యంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామినీ కొలిచేవారికి శివ, విష్ణు ఇద్దరు దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుంది. ఎంతో విశిష్టత కలిగిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామినీ నిష్టతో ఆరాధిస్తే అన్ని వ్యాధులు, పీడలు , బాధలు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. పంచముఖాలలో ఉండే స్వామివారి ముఖానికి ఒక్కో గుణం ఉంటుంది. అయితే హనుమంతుడు ప్రధాన ముఖంగా ఉంటుంది. ఈ ముఖాన్ని చూస్తే ఇష్ట సిద్ధి కలుగుతుంది. నృసింహుహ ముఖం అభీష్ట సిద్ధి కలుగుతుంది. సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి ఉంటుంది. కుడివైపు చివరన ఉండే వరాహ ముఖం దాన ప్రవృత్తిని, ఎడమవైపు చివరన ఉండే హయగ్రీవముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శుభమని పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీ పంచముఖ హనుమాన్ కి ఉన్న 10 చేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి. నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చే విపత్తుల నుంచి భక్తులను కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. అందుకే శ్రీ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శుభప్రదుడుగా ,భక్తుల పాలిట కొంగు బంగారం గా నిలిచారు. అలాగే శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ పట్టాభి సీత రామచంద్రస్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహ అధిపతి దేవతలు (సతీ సమేత నవగ్రహది దేవతలు) , శ్రీ శివాలయం, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి (శ్రీ సుబ్రహ్మణ్యస్వామి), శ్రీ సాయిబాబాలను దర్శించుకోవడానికి నిత్యం ఎంతోమంది భక్తులు తరలివస్తుండడంతో, ఇక్కడి ప్రాంతం ధార్మిక, ఆధ్యాత్మిక క్షేత్రంగా విరార్జిల్లుతుంది. వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగే వార్షికోత్సవ మహెూత్సవ వేడుకలు ప్రత్యేక పూజ, హెూమ, అభిషేక కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని , తీర్థ అన్నప్రసాద లను స్వీకరించాలని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య విజ్ఞప్తి చేశారు.

# సాహిత్య డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం

**యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం**
**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్**

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం ): మైదుకూరు నియోజకవర్గం లోని కాజీపేట మండలం సాహిత్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సాయిరాం రెడ్డి, ప్రిన్సిపల్ సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజేష్, భూమిరెడ్డి రవి కళ్యాణ్, సుధాకర్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమి రెడ్డి రవికళ్యాణ్ మాట్లాడుతూ యోగ అంటే వ్యాయామాల సాధనల సమూహార ఆధ్యాత్మిక రూపం ఆధ్యాత్మిక సాధనాలలో ఒక భాగం మోక్ష సాధనలో భాగమై ధ్యానం అంతర దృష్టి పరమానంద ప్రాప్తి లాంటి ఆధ్యాత్మిక పరమైన సాధనాలకు పునాది అని ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనాలకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుందని హఠాయోగములో భాగమై ఔషధాల వాడకాన్ని తగ్గించి దేహదారుఢ్యాన్ని ముఖ వర్చస్సును విడుమడింప చేస్తుంది. యోగా పరగడుపున చేస్తే బాగుంటుంది అంటే లేవగానే ఉదయము 5 లేదా 6 ఇంటికి మిగతా సమయంలో చేసిన కనీసం గంట ముందు దాకా ఏమి తినకూడదు చేసిన తర్వాత కూడా అంత సమయం ఏమీ తినకూడదు భౌతిక వ్యాయామము లాగా డబ్బులు కట్టి పెట్రోల్ తో ఎక్కడికి వెళ్ళనవసరం లేదు ఇంట్లోనే చలి అయిన ఎండైనా వర్షం అయినా ఆచరించవచ్చు అన్ని రకాల వ్యాధులకు అధిక బరువుకు మానసిక బలమునకు అవసరమైన ముందు జాగ్రత్త యోగ ఆసనంయోగ ద్వారా ప్రతి వ్యక్తులు సృజనాత్మకత నైపుణ్యత పెంపొందించుకోవచ్చునని అనారోగ్యాన్ని దూరం చేసే శక్తి యోగాకు మాత్రమే ఉందని సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలంటే నిరంతర యోగ వ్యాయామం తప్పనిసరి అని మానసిక రోగాలు ఒత్తిడి టాబ్లెట్లు మందులతో నయం కానీ దీర్ఘ కాలిక రోగాలు యోగ ఆసనాలు వ్యాయామం ద్వారా త్వరగా నయమవుతున్నాయని తెలిపారు. జూన్ 21 జరగబోయే ప్రపంచ యోగ దినోత్సవం రోజున యోగ కార్యక్రమ ప్రదర్శన ద్వారా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే చదలవాడ

**పారిశుధ్య పనులను**

**పరిశీలించిన ఎమ్మెల్యే**

**మంచినీటి సౌకర్యం ఉద్యోగుల పనితీరుపై ఆరా**

నరసరావుపేట, : కోటప్పకొండపై వేంచేసియున్న త్రికోటేశ్వర స్వామిని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వేద పండితులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. కొండపై పారిశుధ్యం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. మంచినీటి వసతిని ఉద్యోగుల పనితీరు పై భక్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొండపై ఉండే సిబ్బంది శ్రద్ధతో సేవలందించాలని ఆదేశించారు అనంతరం స్వామివారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు అభిషేకం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ బై పోల్ కోసం పార్టీల కసరత్తు

హైదరాబాద్, జూన్ 16, : తెలంగాణ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి వరకూ సిట్టింగ్ ఎమ్మెల్యే మరణిస్తే, తిరిగి ఆ కుటుంబంలోని వ్యక్తులకే ఎమ్మెల్యే సీటు కేటాయించడంతోపాటు, మిగతా పార్టీలు కూడా పోటీకి దూరంగా ఉండేవి. కానీ తాజా రాజకీయాల్లో అటువంటి ఆనవాయితీకి చెక్ పెట్టేశాయి ప్రధానపార్టీలు. ఈ క్రమంలో 6 నెలల్లోపే జూబ్లిహల్స్ నియోజకవర్గానికి ఉపఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. సిట్టింగ్ సీటును తిరిగి దక్కించుకునే వ్యూహంతో బీఆర్ఎస్ , ఈసారైనా సత్తా చాటేందుకు అధికార కాంగ్రెస్, తామేం తక్కువ కాదంటూ బిజెపి.. ఇలా మూడు పార్టీలు టార్గెట్ జూబ్లీహిల్స్ అంటూ ఇప్పటి నుండే ఎమ్మెల్యే అభ్యర్థుల వేటలో బిజీగా ఉన్నాయి.బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ స్థానంలో తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థి మాత్రమే విజయం సాధించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ జూబ్లిహిల్స్ సీటు వదులుకోకూడదనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ఉంది. 2014లో టీడీపీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన గోపీనాథ్, ఆ తరువాత బీఆర్ఎస్ లో చేరడం 2018, 2023 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలవడంతోపాటు, ఇన్నాళు పార్టీకి నమ్మిన బంటులా ఉన్నారు. మాగంటి గోపీనాథ్ కు కేసీఆర్ కుటుంబంతో మంచి సాన్నిహిత్యం ఉంది. ఇటీవలగోపీనాథ్ పార్థివదేహం వద్ద కేసీఆర్ కంటతడి పెట్టుకున్నారంటే సెంటిమెంట్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కష్టకాలంలో పార్టీని నమ్ముకోవడంతోపాటు, అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా తన విధేయతనుచాటుకున్న మాగంటి గోపీనాథ్ కుటుంబంలో ఆసక్తి ఉన్నవారికే ఎమ్మెల్యే సీటు కేటాయించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఒకవేళ పోటీకి మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు ఆసక్తి లేకపోతే, పీజేఆర్ కుమారుడువిష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ లో మాగంటి కుటుంబమే బరిలోకి దిగుతుందా, లేక పిజేఆర్ వారసత్వం పోటీ ఇస్తుందా అనే ఆసక్తి నెలకొందిజూబ్లీహిల్స్నియోజకర్గంపై కాంగ్రెస్ లెక్కలు మరోలా ఉన్నాయి. హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ కీలకమైన నియోజకవర్గం కావడంతో ఈసారి హస్తం జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేఅభ్యర్థిగా మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ పోటీచేశారు. అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కు గట్టి పోటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ లో మైనారిటీ ఓట్లు అభ్యర్థుల గెలుపోటములు ప్రభావితం చేస్తాయి. ఈక్రమంలో ఈసారి బైపోల్ ఎన్నికల్లోనూ అజారుద్దీన్ కు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలనే భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ లో అజార్ కు పోటీగా గట్టి లాబియింగ్ జరుగుతోంది. జూబ్లీహిల్స్ బరిలో నేనూఉన్నానంటూ పీజేఆర్ కూతరు విజయారెడ్డి సైతం ఇప్పటికే



నియోజకవర్గం ప్రజలను ఆకట్టుకునేలా ప్రచారం మొదలుపెట్టారు. ఇలా అధికార పార్టీ నుండి ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి కేటాయిస్తారనే ఉత్కంఠకొనసాగుతోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి పుంజుకుంది. అదే జోరు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ చూపించాలని కమలం నేతలు భావిస్తున్నారు. 2023 ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకలదీపక్ రెడ్డి పోటీచేశారు. 25 వేల ఓట్లు సాధించి తామేం తక్కువ కాదంటూ నిరూపించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బంధువైన దీపక్ రెడ్డి ప్రస్తుతం సికింద్రాబాద్ బిజెపి డివిజన్ ప్రెసిండెంట్ గాఎంపికై పార్టీలో యాక్టివ్‌గా ఉన్నారు. జూబ్లీహిల్స్ బైపోల్ లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరిగి దీపక్ రెడ్డిని నిలబెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ నిర్ణయం మారితే మరో ఇద్దరు మహిళా నేతలు బిజెపి నుండిఎమ్మెల్యే టిక్కెట్ కోసం పోటీపడుతున్నారు. గతంలో బిజెపి సీటు కోసం చివరి వరకూ ప్రయత్నం చేసి కీర్తిరెడ్డి, కిమ్స్ డైరెక్టర్ డాక్టర్ పద్మ కూడా బిజెపి జూబ్లీహిల్స్ టిక్కెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా బిజెపిలోత్రిముఖ పోటీ హీటు పుట్టిస్తోంది.

# జంగారెడ్డిగూడెంలో జిల్లా ఎస్పీ పర్యటన

ఏలూరు: ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్ సోమవారం నాడు జంగారెడ్డిగూడెంలో పర్యటించారు. పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాల సిస్టమ్ ను ప్రారంభించారుర. ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలకు సాంకేతిక ను వినియోగిస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల వినియోగం పై ప్రజలకు అవాహన కల్పిస్తున్నాం. మత్తు పదార్థాల అక్రమ రవాణ నిరోధానికి ప్రత్యేక చర్యలు వుంటాయి. ఇతర రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్కౌంటర్ ల నేపథ్యంలో జిల్లాలో షెల్టర్ జోన్ ప్రాంతాలలో కుంబింగ్ చేపట్టాం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో భద్రతను పటిష్టం చేశామని అన్నారు.జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పరిధిలో జరిగిన చోరీ కేసులలో చోరీ సొత్తు ను బాధితులకు ఎస్పీ అందచేసారు.

# ఫీజుల దోపిడిని అరికట్టండి..!



**విద్యార్థులకు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలి..**
**నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై చర్యలు చేపట్టాలి..**
**జిల్లా ఉన్నత అధికారులకు సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి వినతి..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్:16: మణుగూరు ఏజెన్సీ ఏరియాలోని మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో కొనసాగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని సామాజిక కార్యకర్త , న్యాయవాది కర్నె రవి డిమాండ్ చేశారు . సోమవారం ఈమెరకు ఆయన జిల్లా ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయని మణుగూరు పట్టణంతోపాటు సబ్ డివిజన్ లో విద్యాహక్కు చట్టం పాటించకుండా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి కార్పొరేట్, ప్రైవేటు వద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఫీజు వివరాలను నోటిసు బోర్డులో అతికించి అందరికీ తెలియజేసే విధంగా ఉండాల్సి ఉండగా ఏ ఒక్క పాఠశాలో కూడా పాటించడంలేదన్నారు. అలాగే గుర్తింపు లేని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి విద్యను వ్యాపారమయం చేశారన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘుంచి విద్యా చట్టాన్ని అమలు చేయకుండా ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి తప్పుడు ప్రచారాలు చేస్తూ లాభార్జనే తమ ధ్యేయంగా ప్రైవేట్ విద్యావ్యవస్థ కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తకాలు, దుస్తులు కూడా విద్యాసంస్థల్లో పెట్టి వ్యాపారం కొనసాగిస్తుంటే విద్యాధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గుర్తింపులేని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే భీనామీ పేర్లతో మెడికల్ షాపును నిర్వహిస్తున్న యజమానులు సదరు దుకాణంలో మందులను విక్రయించడంతో పాటు పెద్ద ఎత్తున ప్రైవేట్ పాఠశాలలకు చెందిన నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ దోపిడీకి తెర లేపారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేశామని తెలిపారు. తక్షణమే ఆ దుకాణం లైసెన్స్ ను ప్రిజ్ చేయాలన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాల దోపిడీపై తక్షణమే చర్యలను కోరుతూ జిల్లా కలెక్టర్, ఐ.టి.డి.ఏ. ప్రాజెక్ట్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖ అధికారి,పోలీస్ స్టేషన్ జిల్లా సేల్స్ ట్యాక్స్ అధికారి, కమర్షియల్స్ ట్యాక్స్ అధికారిని స్వయంగా కలసి పిర్యాదు చేసామని రవి పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ల పేరుతో దోపిడీకి గురి చేస్తున్నాయన్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా జిల్లా విద్యాశాఖ అధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి పాఠ్య పుస్తకాలు యూనిఫారం వ్యాపారం చేస్తున్న విద్యా సంస్థలను సీజ్ చేయాలని తెలిపారు. కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలు అర్హత పరీక్ష పేరుతో అడ్మిషన్లు నిర్వహిస్తూ వ్యాపారం ముసుగులో యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు వేలాది రూపాయలు విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారని అన్నారు. పలు కార్పొరేట్ ప్రయివేట్ పాఠశాలలు గుర్తింపు లేకుండా కొనసాగుతున్నా పట్టించుకోలేదని మండి పడ్డారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉన్నత అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఫీజులను నియంత్రించాలని, ఈ మేరకు ఆయా మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని లేకపోతే మరింత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

**- ప్రతీ పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**
**- అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే..**
**- జీపీ బిల్డింగ్స్, అంగన్వాడీ బిల్డింగ్, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు పనులకు శంకుస్థాపనలు.**
**- ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను పంపిణీ**





జయశంకర్ భూపాలపల్లి, జూన్ 16: పేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. కొత్తపల్లిగోరి మండల కేంద్రంతో పాటు సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, కోనరావుపేట, కొత్తపల్లి(కే), నిజాంపల్లి, రాజక్కపల్లి, చిన్నకోడెపాక గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వోలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా వేంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడైన పాలకుర్తి తిరుపతి - స్వప్న ల ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, మట్టి తీసి నిర్మాణ పనులను మొదలుపెట్టారు. అనంతరం సుల్తాన్ పూర్, కొత్తపల్లి(కే) గ్రామాలల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రాజక్కపల్లి, చిన్నకోడెపాక గ్రామాలల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తపల్లిగోరి లో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. భావితరాలకు స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్..: కొత్తపల్లిగోరి మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో డీయంఎఫ్టి నిధులు రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన భారత రాజ్యంగ నిర్మాణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...భావితరాలకు స్ఫూర్తి ప్రదాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే అన్నారు. మన దేశాన్ని రాచరికం నుంచి ప్రజాస్వామ్య దేశంగా మనుగడ సాగించడానికి అంబేద్కర్ రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని ప్రజలకు రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైందని ప్రజాస్వామ్య దేశంగా భారత్ పరిఢవిల్లుతోందని, అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన ప్రదాత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ అన్ని కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు ఉన్నారు.

## పబ్‌లపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు
## ఇద్దరికి గంజాయి పాజిటివ్

హైదరాబాద్, జూన్16 : తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పోలీసులు మెరుపుదాడులు చేస్తున్నారు. తాజాగా కోకాపేట్‌లోని పబ్‌లో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు ఎస్వోటీ పోలీసులు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు సమాచారంతో ఎస్ఓటీ, నార్సింగి పోలీసులు సంయుక్తంగా పబ్‌లలో దాడులు నిర్వహించారు. కోకాపేటలోని రాబిట్ హెూల్, వై క్యాప్స్, గండిపేటలోని టస్కా పబ్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమానితులకు డ్రగ్స్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో నార్సింగ్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల గచ్చిబౌలిలోని పలు పబ్బులపై కూడా ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఎల్ఎన్ టెర్మినల్ మాల్‌లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. క్లబ్ రోగ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లో దాడులు జరిపిన ఎస్వోటీ పోలీసులు.. డ్రగ్స్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం నలుగురికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. గంజాయి పాజిటివ్ వచ్చిన వారిలో ఫ్రాట్ హౌస్ పబ్ డీజే ప్లేయర్ శివ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే మాదాపూర్, కొండాపూర్‌లో పలు పబ్‌లపై జరిపిన దాడుల్లోనూ డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా.. ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని తేలింది. మాదాపూర్ అఖాన్ పబ్‌లో ఒకరికి, కొండాపూర్ ఏ19 పబ్‌లో మరొకరికి గంజాయ్ పాజిటివ్ అని తేలడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక.. తెలంగాణను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. డ్రగ్స్‌తో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ యువత మాత్రం డ్రగ్స్ బారి నుంచి బయటకురాని పరిస్థితి. డ్రగ్స్ ఊబిలో చిక్కుకుని విలువైన జీవితాన్ని, భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తోంది యువత. మరోవైపు విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ మాఫియా ఈ దందాను నిర్వహి స్తోంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు కూడా డ్రగ్స్ తీసుకుం టూ పట్టుబడుతున్న సందర్భాలు ఎన్నో. సెలబ్రెటీలను కూడా వదలకుండా పోలీసులు పట్టుకుంటున్నారు. అంతేకాకుండా రెస్టారెం ట్లు, పబ్‌లు, హెటల్స్‌లలో తరచూ దాడులు చేస్తూ డ్రగ్స్ మాఫియా ఆగడా లను అరికట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట డ్రగ్స్, గంజాయి సరఫరా కొనసాగుతూనే ఉంది.

## ప్రపంచ వయోవృద్ధుల పై వేధింపుల నిరోధక దినోత్సవం



కరీంనగర్ జూన్ 16:ప్రపంచ వయోవృద్ధుల పై వేధింపుల నిరోధక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి శ్రీ కె వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలో ని ప్రభుత్వ వయోవృద్ధుల వసతి గృహం లో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు, రోజు రోజుకు వయోవృద్ధుల పై వేధింపులు పెరిగిపోతుండటం చాలా బాధాకరం అని, ఈ రోజు మనంఈ స్థితిలోఉన్నామంటేమన పెద్దలు వయోవృ ద్ధుల సలహాలు మార్గనిర్దేశం వలన నేఅని తెలియజేశారు ఈ సందర్భంగా ఏ విధమైన న్యాయ సలహాలకైనా సమస్యకైనా కూడా దేశంలోఎక్కడ ఉన్నా కూడా ఈ విధమైన న్యాయ సమస్యకైనా కూడా టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేసి సహాయం పొందవచ్చును , ఇట్టి కార్యక్రమంలో జడ్జి పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ వయోవృద్ధుల గృహ నిర్వాహకురాలు రాధిక పాల్గొన్నారు.

## ప్రపంచ వయోవృద్ధుల పై వేధింపుల నిరోధక దినోత్సవం

**ఫ్రెండ్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక -అధ్యక్షుడిగా సీపతి బానయ్య, కార్యదర్శిగా సువర్ణ గణపతి**

మంథని ప్రతినిధి, జూన్ 16: మంథని పట్టణంలో ప్రముఖ క్లబ్ అయిన ఫ్రెండ్స్ క్లబ్ కార్యవర్గం ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీపతి బానయ్య, ఉపాధ్యక్షుడిగా మందల సత్యనారాయణ, కార్యదర్శిగా సువర్ణ గణపతి, సంయుక్త కార్యదర్శులుగా కొమురోజు శ్రీనివాస్ (పిడి), మల్క గోపాల్ రావు, కోశాధికారిగా బిరుదు మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా రావికంటి సతీష్, మెండే రాజయ్య, నరెడ్ల శ్రీనివాస్, ఆకుల రాజబాపు, గట్టు శివశంకర్ లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా గంగాధర్ వ్యవహరించారు. ఫ్రెండ్స్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు పేర్కొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలి



కరీంనగర్ జూన్ 16:ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడానికి తల్లి దండ్రులు ముందుకు రావాలని ప్రభుత్వ పాఠశాలలో పోటీ పరీక్షలలో అర్హత సాధించిన ఉపాధ్యాయులు మంచి బోధన అందిస్తారన్న విషయం తల్లి దండ్రులు గ్రహించాలని సు డా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలో ఉపాధ్యాయులు తల్లి దండ్రులు గ్రామస్తులతో కలిసి సు డా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకు ఇస్తున్న ప్రోత్సాహాలను తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్ని వసతులతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందిస్తుందని ప్రైవేట్ పాఠశాలలో చదివితేనే బాగా చదువుకుంటారన్న అపోహను వీడాలని నరేందర్ రెడ్డి సూచించారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆనందం, హెడ్ మాస్టర్ నారాయణ స్వామి, ఉపాధ్యాయురాలు సుధారాణి స్థానిక నాయకులు స్వామి గౌడ్, మడుపు మోహన్, శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గనులు, డిపార్ట్ మెంట్స్ లలో యోగా ఘనంగా నిర్వహించాలి

**పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్**



రామగుండం:అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 జియం కార్యలయ సమావేశ హాలు నందు పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి పలువురు యోగా శిక్షకులతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్ మాట్లాడుతూ యోగా శిక్షకులతో తెలియజెస్తూ ఆర్జీ-1 లోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్స్ లలో యోగ దినోత్సవం వరకు ప్రతి రోజు ఉదయం సామూహిక యోగా సానాలు నిర్వహించలని ఆలాగే అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించి ఉదయం పస్ట్ షిఫ్ట్ సమయంలో ఉద్యోగులకు ఆరోగ్య పరిరక్షణ గురించి అవగాహన కల్పించి అందుకు అనుగుణంగా ప్రతీ ఒక్కరు నిత్య జీవితంలో ఒక్క గంట సమయం కెటాయిస్తూ తమ ఆరోగ్యాన్నీ కాపాడుకోవాలని తెలియజేసారు. ఈ సమావేశంలో సీనియర్ పి.ఓ శ్రావణ్ కుమార్, హనుమంతరావు, సంక్షేమ అధికారులు రవీంధర్, గణేశ్, నాగరాజు, సాయి, యోగా శిక్షకులు రఘుసింగ్, లక్ష్మినారాయణ, లత, సుజాత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పలు విషయాల గురించి సంక్షేమాదికారులతో సమీక్ష సమావేశం



రామగుండం: ఆర్.జి.1 ఏరియాలోని గనులు మరియు డిపార్ట్ మెంట్స్ లలో పని చేస్తూ గైర్హాజర్ ఉద్యోగుల గురించి, సిఏంపిఎఫ్ నామినేషన్లు పెండిగ్, కారుణ్య నియామక ఉద్యోగాలు, టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై తదితర అంశాలపై అన్ని గనుల సంక్షేమాదికారులతో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి మరియు పర్సనల్ అధికారులు, సంక్షేమాదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడము జరిగినది. ఈ సమీక్షా సమావేశంలో ఆర్.జి 1 ఏరియాలోని కార్మికులకు సంబందించిన పలు అంశాల గురించి చర్చించటం జరిగింది. పదవి విరమణ పొందిన ఉద్యోగుల టర్మినల్ బెన్ ఫిట్స్ చెల్లింపు, పెన్షన్ సంబంధిత సమస్యలు మరియు ట్రాన్స్ ఫర్, విధులకు గైర్హాహాజరు అవుతున్న కార్మికులకు సంబందించిన కౌన్సిలింగ్ వివరాలు మరియు హాజరు శాతం పెంచుటకు చేపట్టవలసిన ప్రణాలికలు, సి.ఏం.పి.ఎఫ్ నామినేషన్స్, కారుణ్య నియమకాలు, క్వార్టర్ అలాట్ మెంట్, కోర్ట్ కేసుల వివరాలు, బదిలీలకు సంబందించిన మరియు అర్జీ.1 లోని ఇతర పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన, ఉద్యోగులకు యొక్క సంక్షేమ సదుపాయాలు, బెన్ ఫిట్స్ గురించి ఈ సమావేశంలో చర్చించటం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ పి.ఓ శ్రావణ్ కుమార్, హనుమంత రావు, సంక్షేమ అధికారులు రవీంధర్, గణేశ్, నాగరాజు, సాయి, డిప్యూటి సూపర్డేంట్ వూట్ల దేవా చారి తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కాశిపాక రాజేష్ మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలి

**తొలిసారిగా జిల్లాకు వచ్చిన కాశిపాక రాజేష్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



కరీంనగర్ జూన్ 16:ఇటీవల టిపిసిసి ప్రకటించిన కార్యవర్గంలో పీసీసీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన కాశిపాక రాజేష్ తొలిసారి పర్యటన సందర్భంగా జిల్లాకు చెందిన పార్టి శ్రేణులు ఘనస్వాగతం పలికారు. డీసీసీ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల కిషన్, మూల జైపాల్, జొన్నాల రమేష్ బట్టు రాజేందర్ పూల బొకెలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కాశిపాక రాజేష్ కు టీ.పీ.సీ.సీ కార్యవర్గంలో జనరల్ సెక్రెటరీగా అవకాశం ఇవ్వటం సంతోషకరమన్నారు. రాబోయే కాలంలో ఆయన మరిన్ని పదవులు అధిరోహించాలని వారు కోరారు.

## కాంగ్రెస్ పార్టితోనే సొంతింటి కలసకారం ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట జూన్ 16: ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే దొంతి మాదవ రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని నల్లబెల్లి, దుగ్గొండి మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు ముగ్గు పొసే కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేశారు. ఎమ్మెల్యేకు లబ్ధిదారులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు లబ్ధిదారులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంట్లోనే సముద్ర స్నానం



ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా.. సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉప్పు నీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు.
జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పు శాతం) అత్యధికంగా ఉండే ఈ సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవంతంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది. శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.

# స్లిమ్‌గా.. స్టైలిష్‌గా..

ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్కస్టైలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా! ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు.




ఇక ఇతర స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్ బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ. 79,999.



# పీసీవోఎస్ ఉన్న మహిళలు తప్పనిసరిగా పాటించాల్సిన డైట్..

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్).. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మహిళలు ప్రస్తుతం ఈ వ్యాధితో బాధపడుతున్నారు. పీసీవోఎస్ వచ్చిన మహిళల్లో రుతుక్రమం సరిగ్గా ఉండదు. శరీరంలో ఆండ్రోజన్ స్థాయిలు పెరిగిపోతాయి. సంతాన లోపం సమస్య ఏర్పడుతుంది. అధికంగా బరువు పెరుగుతారు. మొటిమలు ఏర్పడుతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మంది మహిళల్లో ఒకరు పీసీవోఎస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్య వచ్చిన వారు కచ్చితంగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పీసీవోఎస్‌ను తగ్గించుకునేందుకు జీవన విధానం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రధానంగా తీసుకునే ఆహారంలో అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ఒత్తిడిని తగ్గించుకోవాలి..: పీసీవోఎస్ ఉన్న మహిళలు శారీరక శ్రమ జరిగేలా చూసుకోవాలి. అలా లేకపోతే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ అయినా చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. అందుకు గాను యోగా, ధ్యానం ఎంతగానో సహాయం చేస్తాయి. పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు గడపడం, పుస్తకాలు చదవడం, మనస్సుకు నచ్చిన సంగీతాన్ని వినడం వల్ల కూడా ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి. అలాగే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాలి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక రోజుకు తప్పనిసరిగా 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. అలాగే డాక్టర్ సూచన మేరకు ఐనోసిటోల్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి సప్లిమెంట్లను వాడాలి. ఇవి ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూస్తాయి. అలాగే హార్మోన్లు సమతుల్యంలో ఉండేలా చేస్తాయి. నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం పీసీవోఎస్ వచ్చిన మహిళలు అందరికీ కూడా ఒకేలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం ఉండదు. మహిళను బట్టి, ఆమె ఆరోగ్య పరిస్థితులను బట్టి భిన్న రకాల మందులను వాడాల్సి ఉంటుంది.
ఈ ఆహారాలను తినాలి..: సరైన ఆహారం తీసుకుంటూ డైట్ పాటిస్తే షుగర్ లెవల్స్‌ను పెరగకుండా చూసుకోవచ్చు. శరీరంలో వాపులు కూడా తగ్గుతాయి. హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో ఇన్సులిన్ నిరోధకత సహజంగానే చాలా మందిలో అధికంగా ఉంటుంది. అందువల్ల ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను షుగర్ తక్కువగా ఉండే ఆహారాలను, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాలి. తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ ఉండే ఆహారాలను తినాలి. ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్‌ను తినాలి. రీఫైన్ చేయబడిన ఆహారాలను తినడం మానేయాలి. దీంతో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకోవచ్చు. అధిక బరువు తగ్గుతారు. డయాబెటిస్ రాకుండా ఉంటుంది. పీసీవోఎస్ సమస్య నుంచి బయట పడవచ్చు. ప్రోటీన్లు ముఖ్యం..: ప్రోటీన్లు ఎక్కువగా ఉండే కోడిగుడ్లు, తోఫు, పప్పు దినుసులను, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే అవకాడో, నట్స్, సీడ్స్, ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే పీసీవోఎస్ ఉన్న మహిళలకు మేలు జరుగుతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినడం మానేయాలి. ఖర్జూరాలను తినవచ్చు. పాలకూ ర, పియర్స్ పండ్లు, నారింజ వంటి వాటిని తింటుండాలి. పాలు, పాల ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇలా ఆహారంలో పలు మార్పులు చేసుకుంటూ రోజూ వ్యాయామం చేస్తూ అన్ని జాగ్రత్తలను పాటించడంతోపాటు డాక్టర్లు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడుతుంటే పీసీవోఎస్ సమస్య నుంచి మహిళలు సులభంగా బయట పడతారు. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

# అన్ని రోగాలకూ ఒకటే ఫార్ములా!



ఊపిరితిత్తులపై భారం తగ్గి.. శ్వాసకోశ సమస్యలూ తగ్గుముఖం పడుతాయి. ఎప్పుడూ ఆందోళనగా ఉంటున్నారా? అయితే, '4-7-8 ఫార్ములా'ను ప్రయత్నించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఎక్సర్‌సైజ్ శ్వాసను నియంత్రించడంతోపాటు ఆందోళన లక్షణాలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

ఉద్యోగ లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు.. సగటు జీవిపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. దీర్ఘకాలంలో నిద్రలేమి, గుండె సంబంధ రోగాలతోపాటు ఇతర అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికే కొవిడ్ మహమ్మారి వల్ల ఊపిరితిత్తులు ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఫలితంగా, చాలామందిని శ్వాస, ఉదర సంబంధ సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఈ సమస్యలన్నిటికీ '4 %- 7 -% 8 బ్రీతింగ్ టెక్నిక్'తో చెక్ పెట్టేయొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేస్తే చాలు..: ఈ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం చాలా సులభం. ముందుగా నాలుగు సెకన్ల పాటు ముక్కు ద్వారా శ్వాసను లోపలికి పీల్చుకోవాలి. ఆ తరువాత ఏడు సెకన్ల పాటు శ్వాసను నిలిపివేయాలి. ఆ తరువాత 8 సెకన్ల పాటు శ్వాసను మెల్లగా బయటికి వదలాలి. ఇలా.. రెండు నుంచి నాలుగు సార్లు రిపీట్ చేస్తే సరిపోతుంది. ఎన్నో లాభాలు..: 4-7-8 బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ టెక్నిక్‌ను ఫాలో అవ్వడం ద్వారా శ్వాసపై ధ్యాస పెరుగుతుంది. దాంతో, ఆలోచనలు అదుపులో ఉండి.. మానసిక ఒత్తిడి దూరం అవుతుంది. ప్రతిరోజూ ఐదు నిమిషాలపాటు ఈ ఫార్ములాను ఫాలో అయితే.. మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ విషయం.. బ్రెయిన్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైంది. శరీరంలో కార్టిసాల్ స్థాయులను తగ్గించడంలో '4-7-8 ఫార్ములా' సాయపడుతుంది. ఫలితంగా, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిద్రలేమి దూరం అవుతుంది. ఈ ఫార్ములాతో శరీరం పూర్తిగా రిలాక్సయి.. నిద్ర నాణ్యత పెరుగుతుంది. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయని అనేక ఫిజియోలాజికల్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అందులోనూ '4-7-8 ఫార్ములా' హృదయ స్పందనలను కంట్రోల్‌లో ఉంచుతుంది. రక్తపోటును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫలితంగా, హృద్రోగ సమస్యలను దూరం చేస్తుంది. '4-7-8 ఫార్ములా'ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవారిలో ఆక్సిజన్ స్థాయులు పెరుగుతాయి. దీంతో

## ఈ ప్రయోజనాల గురించి తెలిస్తే..

# రెడ్ రైస్‌ను తినడం వెంటనే మొదలు పెడతారు..!

దక్షిణ భారతదేశంతోపాటు ఆసియాలోని అనేక దేశాలకు అన్నమే ప్రధాన ఆహారంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే బియ్యంతో అనేక రకాల వంటకాలను కూడా చేసి తింటుంటారు. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా తెల్ల బియ్యం తినకూడదని, బ్రౌన్ రైస్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా మరో రైస్ వెరైటీ కూడా ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అదే రెడ్ రైస్. ఇది మదురు ఎరుపు రంగులో ఉంటుంది. చూసేందుకు అంతగా ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ రైస్‌ను తింటే బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అధిక బరువు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే రెడ్ రైస్‌కు ఆ రంగు వచ్చింది. ఆంథో సయనిన్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బెర్రీ పండ్లతోపాటు ఎరుపు రంగు ఆహారాల్లో అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. ఈ ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఆహారం అధికంగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..: ఇతర రైస్ వెరైటీలతో పోలిస్తే రెడ్ రైస్ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. ఈ అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ రైస్‌ను నిరభ్యంతరంగా తినవచ్చు.



పైగా ఈ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ రైస్ ఎంతో మేలు చేస్తుంది. రెడ్‌రైస్‌లో అధికంగా ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. వాపులు, నొప్పులు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో అనేక మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ రైస్‌లో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రెడ్ రైస్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మారుస్తుంది. జింక్ కూడా ఈ రైస్‌లో అధికంగానే ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. రెడ్ రైస్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రైస్‌ను తింటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా రెడ్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# ఏ టీ సీ కోర్సులు ప్రారంభం



జయశంకర్ భూపాలపల్లి, జూన్ 16: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ భూపాలపల్లి మరియు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఆధ్వర్యంలో 2025-26/27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ నూతన కోర్సులను ప్రారంభించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐటీఐ అడ్వాన్స్డ్ టెక్నాలజీ కోర్సులకు సంబంధించిన అడ్మిషన్ల పోస్టర్న్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చక్కని అవకాశం అని ఐటీఐ లో ప్రవేశాలకు 10 వతరగతి ఉత్తీర్ణులై అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులు 2025 జూన్ 21వ తేదీలోగా https://iti.telangana. gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేయవచ్చుఅని దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ పద్ధతిలో ఉంటుందనీ తెలిపారు. ఈ కోర్సుల కాలవ్యవధి 1 లేదా 2 సంవత్సరాలు ఉంటుందని అభ్యర్థులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు 10వ తరగతి మార్కులు, ఆధార్ కార్డు మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు ప్రభుత్వ ఐటిఐ భూపాలపల్లి కార్యాలయాన్ని సంప్రదించవచ్చు అనిమరిన్ని వివరాలకు: సంప్రదించండి: సెల్ నెం: 8985100563 స్పందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఐటీఐ ప్రిన్సిపల్ జమ్లునాయక్, ఆర్డిఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తి కు 03 రోజుల జైలు శిక్ష




గోదావరిఖని: రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్%డ%డ్రైవ్ లో దొరికిన 9 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా వారికి 14,000/- రూపాయల జరిమానా విధించారు. రెండవసారి పట్టుబడిన ఉప్పల నరేష్ మరియు అసంపెల్లి నగేష్ లాకు 03 రోజుల జైలు శిక్ష విధించారు. కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.

## హైయెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్న ఈదునూరి శంకర్

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహరి అభినందన



రామగుండం: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపెల్లి జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు రక్తదాన కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించినందుకు ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారు హైయెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు మరియు ప్రశంస పత్రం ను అందజేసినారు ఈ సందర్భంగా 22 సంవత్సరాలుగా ఈదునూరి శంకర్ చేస్తున్న యువజన, చైతన్య ,సేవా, కార్యక్రమాలపై కలెక్టర్ అభినందించినారు ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ సాదుల వెంకటేశం రాజగోపాల్ , శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## భూమి పూజలో పాల్గొన్న పెండెం రామానంద్



నర్సంపేట జూన్ 16 ఇళ్లు లేని ప్రతి పేదోడికి ఇళ్లు కట్టించి ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నర్సంపేట పట్టణానికి చెందిన 9,19, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులకు రామానంద్ భూమి పూజ చేసి ఇంటి నిర్మాణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, కొలువుల వెంకటేశ్వర్లు, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, 19వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్, చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, వార్డు ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

### ట్రాఫిక్ సిఐ.బి రాజేశ్వరరావు



గోదావరిఖని: గోదావరిఖని స్థానిక మున్సిపల్ కార్యాలయం టీ జంక్షన్ వద్ద సోమవారం నాడు గోదావరిఖని ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధన పై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు వాహనదారుడు లైసెన్స్ తో పాటు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ముఖ్యంగా విద్యార్థులు త్రిబుల్ రైడింగ్ చేయరాదని అర్ధరాత్రి దాటినా తర్వాత అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ బి రాజేశ్వరరావుపిల్లలకు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో జి. హరి శేఖర్ ,న్. రామరాజు మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# అప్పటి పనుల్లో నాన్యత లోపం వల్లే రిజర్వాయర్ కు ఈదుస్తితి వచ్చింది

### 2.965 టీఎంసీల సామర్థ్యంతో..బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కుంగిన కట్ట పనులు పూర్తిచెయ్యాలి కెసి ఆయకట్టు రైతుల విన్నపం

మైదుకూరు(బ్రహ్మంగారి మఠం): కడప-కర్నూలు జిల్లాలకు తాగు, సాగు నీరందించే కేసీ కాలువ కింద దాదాపు రెండున్నర లక్షల ఆయకట్టు ఉంది. కర్నూలులో 1.73 వేల ఎకరాలు, కడప జిల్లాలో 92 వేల ఎకరాలు కేసీ కాలువ కింద సాగువుతాయి. అయితే వర్షాలు సక్రమంగా లేనపుడు, తుంగభద్ర డ్యాం నుంచి పూర్తి స్థాయిలో నీరందనపుడు కేసీ కాలువ చివరి ఆయకట్టుకు నీరందక రైతులకు ఇబ్బంది పడేవారు. దీన్ని నివారించేందుకు మిడుతూరు మండలం అలగనూరు గ్రామ సమీపంలో 2.965 టీఎంసీల నీటి సామర్థ్యంతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను నిర్మించారు. 1985లో ఈ పనులకు రూ.3.06 కోట్లతో పాక్షికంగా పరిపాలనా ఆమోదం తెలిపి, ఆనాటి సీఎం ఎన్టీ రామారావు శంకుస్థాపన చేశారు. కేసీ కెనాల్ నుంచి 119.65కి.మీ వద్ద ఇన్ లెట్ ఛానల్ ద్వారా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోకి నీరు మళ్లించాలి. అయితే ప్రణాళిక ప్రకారం పనులు జరగలేదు. తిరిగి 1999లో రూ.59.7 కోట్లతో రిజర్వాయర్ నిర్మాణాన్ని ప్రారంభించారు. 2005లో నిర్దేశిత సామర్థ్యం మేరకు రిజర్వాయర్‌ను నీటితో నింపారు. ఇక్కడి నుంచి కుందూ నది ద్వారా రాజోలి ఆనకట్టకు నీరు తరలించి, అక్కడి నుంచి కడప జిల్లా కేసీ చివరి ఆయకట్టుకు నీరందిస్తారు. ఇదీ అలగనూరు రిజర్వాయర్ ప్రయోజనం. ఈ జలాశయాన్ని నింపడం మొదలలు పెట్టాక కేసీ చివరి ఆయకట్టుతో పాటు తలముడిపి రైతులకు కూడా నీరు అందుతోంది. నిర్మాణ వైఫల్యం, పర్యవేక్షణ లోపం వల్ల రిజర్వాయర్ బండ్ అక్కడక్కడా కుంగడం ఆరంభించింది. అది ఎక్కువై 2017లో 2.50 కి.మీ నుంచి 2.75 కి.మీ వరకు సుమారు 100 మీటర్ల మేర బాగా కుంగిపోయింది. అధికారులు తక్షణ మరమ్మతుల కోసం రూ.38 లక్షలతో ప్రతిపాదనలు పంపించారు. తాత్కాలిక పనులు చేసి రిజర్వాయర్‌ను అధికారులు నీటితో నింపారు. ఆ తర్వాత నీటి ఉధృతికి బండ్ 250 మీటర్ల పైన కుంగిపోయింది. దీని మరమ్మతు కోసం 2019లో దాదాపు రూ.20 లక్షలతో మళ్లీ తాత్కాలిక పనులు చేపట్టారు. కట్ట పటిష్టంగా లేదన్న ఉద్దేశంతో రిజర్వాయర్ సామర్థ్యం 2.965 టీఎంసీలు కాగా, 2.64 టీఎంసీల నీటితో నింపారు. ఆ తర్వాత నిపుణుల కమిటీ రిజర్వాయర్‌ను పరిశీలించి బండ్‌ను ఆధునికీకరించకపోతే రిజర్వాయర్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

# యోగా చేయండి - ఆరోగ్యంగా ఉండండి

### జీ.ఎం. కొలిపాక నాగేశ్వరావు




కమాన్ పూర్ ప్రజా క్రాంతి జూన్ 16: నిత్యం యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలని రామగుండం -3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి వ్యాప్తంగా జూన్ 16 నుండి 21 వరకు, వారం రోజులపాటు అన్ని గనులు, విభాగాల్లో నిర్వహించనున్న యోగాభ్యాస కార్యక్రమాన్ని సోమవారం జి.ఎం. కార్యాలయం నందు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జి.ఎం. కార్యాలయంలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులతో యోగా శిక్షకురాలు సూదుల మల్లేశ్వరి యోగాభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా, ఒత్తిడిని నివారిస్తుందని అన్నారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ యోగా విశిష్టతను గురించి తెలియజేయడమే కాకుండా, యోగాభ్యాసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఉద్యోగులందరూ యోగా కోసం రోజు కొంత సమయాన్ని కేటాయించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ప్రతినిధి సంతోష్ కుమార్, అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్.వెంకటరమణ, ఫైనాన్స్ ఎజియం వి.శ్రీనివాసులు, ఎస్వోటుజిఎం బి.వి.సత్యనారాయణ, వివిధ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వెంకటాయ పల్లి గ్రామంలో జరిగిన దొంగతనం కేసులో నిందితులను అరెస్టు చేశాం..

### - చొప్పదండి సి ఐ ఏ ప్రదీప్ కుమార్



చొప్పదండి ని.వ. జూన్ 16: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకటయ్యపల్లి గ్రామంలో తేది 8న జరిగిన దొంగతనం కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చొప్పదండి సి ఐ ఏ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ దొంగతనం కేసు విచారణలో భాగంగా, ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం 20 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసిన అనంతరం వారిని జైలుకు తరలించినట్లు తెలిపారు. మరొక నిందితుడు అయిన పిట్టల అరవింద్ రామారావుపల్లి గ్రామం, చందుర్తి మండలం వాసిని కూడా అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 3 తులాల బంగారం స్వాధీనం చేసుకుని అనంతరం నిందితుడిని జైలుకు తరలించినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సీఐ చొప్పదండి ఏ. ప్రదీప్ కుమార్, బి. వంశీ కృష్ణ (గంగాధర పోలీస్ స్టేషన్), మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు పేర్కొన్నారు. కేసుకు సంబంధించి మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సీఐ ప్రదీప్ కుమార్ వెల్లడించారు. త్వరలోనే మిగిలిన నిందితులను కూడా పట్టుకుంటామని ఆయన చెప్పారు.

# ప్రజావాణి దరఖాస్థులను పరిష్కరించాలి



జయశంకర్ భూపాలపల్లి, జూన్ 16: ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మూడు రోజులలో పరిష్కారం చూపాలని, తదుపరి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 53 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన కాకతీయ కళశాల విద్యార్థులు

నర్సంపేట జూన్ 16 ఇంటర్ ఐపిఏఎస్ఈ ఫలితాల్లో కాకతీయ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించారని కళాశాల డైరెక్టర్ గోగుల సృజన రెడ్డి అన్నారు. ఎంపిసి విభాగంలో చీకటి దివ్య ప్రసన్న ఎండీ.సమ్రీన్ 467, ఎండీ. షాజియ 466 BPC విభాగంలో జన్ను శివాని 434 మార్కులు సాధించారని విద్యార్థులను కళాశాల డైరెక్టర్తో పాటు ప్రిన్సిపాల్ మాధవ రెడ్డి,ఏఓ వీరా రెడ్డి ,అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా సృజనారెడ్డి మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి మంచి విద్యను అభ్యశించి కళాశాలకు, తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




రామడుగు: రామడుగు మండలం వెలిశాల గ్రామానికి చెందిన నేత అనిల్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో మరణించగా బాధిత కుటుంబానికి 38 లక్షల టాటా హెల్త్ ఇన్సూరెన్స్ చెక్కును చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా సోమవారం అందజేశారు. అనంతరం టాటా ఇన్సూరెన్స్ ఆఫీసర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ జవాజి హరీష్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్ మాజీ సర్పంచ్ కాడే శంకర్ కోలా రమేష్ మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగారావు అంజనీ ప్రసాద్ జెడ్పి కోఆప్షన్స్ జక్కుల బాబు సుధీర్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం భారతీయ విద్యార్థుల కు రక్షించండి

### జమాతే ఇస్లామీ హింద్ ప్రతినిధులు



కమాన్ పూర్ 16: ఇజ్రాయెల్, ఇరాన్ ఆదివారం వరసగా మూడో రోజూ పరస్పరం భీకర దాడులు చేసుకున్నాయి. ఇరాన్ రక్షణ శాఖ ప్రధాన కార్యాలయంతో పాటు గ్యాస్, చమురు శుద్ధి కర్మాగారాలపై ఇజ్రా యెల్ భారీగా దాడులు చేసింది. క్షిపణి దాడులతో టెహ్రాన్ దద్దరిల్లిపోయింది. ఇరాన్ క్షిపణులు ఇజ్రాయెల్లో భారీ విధ్వంసం సృష్టిస్తున్నాయి. పశ్చిమాసియాలోని అమెరికా సైనిక, వైమానిక స్థావరాలు తదితరాల జోలికి రావొద్దని ఇరాన్ను ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. వాటిపై దాడులు చేస్తే కనీవినీ ఎరగని రీతిలో సైనిక శక్తిని ప్రయోగించి ఇరానన్ను తుడిచిపెట్టేస్తామని హెచ్చరించారు. తక్షణం దిగొచ్చి తమతో అణు ఒప్పందం చేసుకుం టేనే దాడులు తగ్గుముఖం పడతాయని పునరుద్ఘాటించారు. ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ -వైస్ ప్రెసిడెంట్ -జమాత్ ఇ ఇస్లామీ హింద్ టెమ్రీస్ కౌన్సలర్ మాట్లాడుతూ భారత విద్యార్థుల ను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల ను డిమాండ్ చేసారు.




# దోస్త్ చేద్దామా! ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో

## నాణ్యమైన విద్య, ప్రశాంతమైన వాతావరణం, విశాలమైన భవనం

గోదావరిఖని : గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నగర నడిబొడ్డులో బస్టాండుకు సమీపంలో చుట్టుపక్క గ్రామాల విద్యార్థులకు అందుబాటులో ఉన్న మన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతోమంది మేధావులుగా ప్రభుత్వ ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా , న్యాయవాదులుగా జర్నలిస్టులుగా, దేశ సేవలో సైతం ఈ ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న వారు ఉండడం ఎంతో గర్వంగా ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజో అన్నారు. ఇలాంటి కళాశాలలో ఈ ప్రాంత విద్యార్థులే కాక చుట్టుపక్క గ్రామాల విద్యార్థులు దోస్త్ ద్వారా కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని తెలిపారు.నాణ్యమైన విద్య, విశాలమైన భవనం.: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవజ్ఞులైన ప్రభుత్వ అధ్యాపకులచే నాణ్యమైన విద్యతోపాటు, విశాలమైన భవనంలో, పచ్చని వాతావరణంలో విద్యార్థినీ విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారము, క్రమశిక్షణ పతి విద్యార్థికి అందించబడును.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రత్యేకతలు.: బిఏ, బీకాం, కంప్యూటర్ కోర్సుల తో పాటు సైన్స్ కంప్యూటర్ కోర్సులు విశాలమైన కంప్యూటర్ ల్యాబ్స్, అధునాతమైన పరికరాలతో సైన్స్ పరికరాలతో విద్యను అందించబడునని, అంతేకాకుండా కళాశాలలో విద్యార్థులకు సామాజిక సేవ అందించబడునని వాటి కొరకు ప్రత్యేకంగా మ కళాశాలలో న్. సి. సి, న్. స్, స్, మరియు జె.కే. సి.%జీఖజ%, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీ పోటీలతో వివిధ కోర్సులతో విద్యార్థిని విద్యార్థులకు అందించబడును, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకున్న వారు ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు దేశ సేవలో ఉన్నారని తెలిపారు. నిఘా నేత్రాల మధ్య విద్యార్థుల పర్యవేక్షణ, విద్యా అందించబడును.విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల భవనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా నేత్రాల మధ్య విద్యను అందించడమే కాకుండా ప్రతి ఒక్క విద్యార్థినిల పై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి మహిళా అధ్యాపకులచే ప్రతిరోజు పర్యవేక్షణ చేయబడును.




### అనుభవమైన అధ్యాపకులతో విద్యా బోధన
### దోస్త్ అడ్మిషన్తో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చేరండి
### కళాశాల ప్రిన్సిపల్ జై కిసాన్ ఓజో

కళాశాలలో జాబ్ మేళా!: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో మంది విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హైదరాబాద్, బెంగళూరు, మద్రాస్, ప్రముఖ కంపెనీ నుండి జాబ్ మేలను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించిన చరిత్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి.: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజో. గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్ తో విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజో తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన, విద్యతోపాటు క్రమశిక్షణ మరియు విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని తెలిపారు. మిగతా వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించగలరని తెలిపారు.

# కాంగ్రెస్ కుటిల రాజకీయాలకు భయపడం...


**-తెలంగాణ ప్రజలు అన్నిగమనిస్తూనే ఉన్నరు**
**-ప్రజల పక్షాన ప్రతిపక్ష హెూదాలో ప్రశ్నిస్తాం**
**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని ప్రతినిధి, జూన్ 16: తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి కుటిల రాజకీయాలకు పాల్పడుతోందని, కాంగ్రెస్ కుట్రలు,బెదిరింపులకు భయపడేది లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ రేస్ కేసులో ఏసీబీ ముందు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ హాజరు కానున్న నేపథ్యంలో కేటీఆర్ కు మద్దతు గా మంథని నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారి ఆధ్వర్యంలో భీఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాద్ తెలంగాణ భవన్ కు తరలివెళ్లారు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్తో పాటు పలువురు నాయకులతో కలిసి కేటీఆర్ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మానీఫెస్టో, హమీల పేరుతో ప్రజలను మోసం చేసిందని, హమీలను అమలుచేయాలని ప్రశ్నిస్తే బీఆర్ఎస్ పార్టీ నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. నోటీసులు, విచారణ పేరుతో భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారని, ప్రతి అంశాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హమీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ప్రతిపక్ష హెూదాలో ప్రశ్నిస్తూనే ఉంటామని, ఎన్ని కేసులు పెట్టినా వెనుకడుగు వేయమని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌కు వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు

## విచారణ చేపట్టిన అధికారులు



హైదరాబాద్, జూన్16 : జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. లుఫ్తాన్సా ఎల్‌హెచ్ 752 విమానానికి ఈ బెదిరింపు కాల్ రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ఫైలట్ ల్యాండ్ చేయలేదు. విమానం తిరిగి జర్మ నీకి ప్రయాణమైంది. కాగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రావాల్సిన విమానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్ విమానాశ్రయానికి వెళ్లింది. దీంతో జర్మనీ పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ సాగిస్తున్నారు. జర్మనీ నుంచి బయలుదేరిన విమానం దాదాపు 8, 9 గంటల తర్వాత శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోవాల్సి ఉంది. విమానంలో ఎక్కువ మంది హైదరాబాద్‌కు చెందిన ప్రయాణీకులు ఉన్నారు. అలాగే ముంబైకు చెందిన వారు కూడా ఉన్నారు. అయితే బాంబు బెదిరింపు కారణంతో లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్‌కు వెళ్లింది. అక్కడ ఎయిర్ పోర్టు అధికారులు పరిశీలించిన తర్వాత బాంబు లేదని తేల్చారు. అదొక ఫేక్ కాల్‌గా గుర్తించారు. అయినా మరో 2, 3 గంటలు విమానాన్ని పూర్తిగా తనిఖీలు చేసిన తర్వాత బయలుదేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విమానాశ్రయం లోనే ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. జర్మనీ నుంచి బయలుదేరి న సుమారు రెండు గంటల ప్రయాణం అనంతరం విమానానికి బాంబు బెదిరింపు కాల్ రావడంతో ఫైలట్ తిరిగి ఫ్లైట్‌ను ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు. అనంతరం అధికారులు విమానాన్ని ఆధీనంలోకి తీసుకొ ని భద్రత చర్యలు చేపట్టారు. ఎల్‌హెచ్ 752 విమానం జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టు నుంచి అక్కడి కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2.14 గంటలకు బయలుదేరింది. షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారం అర్ధరాత్రి దాటాక చేరుకోవాల్సి ఉంది. అయితే బాంబు బెదిరింపు కారణంగా విమానాన్ని వెనక్కి మళ్లించారు. హైదరాబాద్‌లో విమానం ల్యాండింగ్‌కు అనుమతి రాకపోవడంతోనే ఫ్లైట్‌ను వెనక్కి మళ్లించినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రయాణికులకు విమానాశ్రయం లోనే వసతి కల్పించినట్లు తెలియవచ్చింది.

# షార్జా లో కరీంనగర్ వాసి మృతి



కరీంనగర్ జూన్ 16: కరీంనగర్ పట్టణంలోని కాశ్మీర్ గడ్డకు చెందిన ఖాజా మెహరాజ్ (46) అనే వ్యక్తి ఆదివారం రాత్రి గల్ఫ్ దేశం షార్జా లో మృతి చెందాడు. మెహరాజ్ ఖాజా గత 8 సంవత్సరాలుగా షార్జా లో ఉంటూ అల్ ఖైరిన్ బాయ్స్ పాఠశాలలో ప్రొఫెసర్గా ఉంటూ విద్యార్థులకు విద్యను బోధించుచున్నాడు. ఆదివారం రోజున ఆయన కుటుంబ సభ్యులు కరీం నగర్ నుండి ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో అక్కడే ఉన్న వారి బంధువులను ఆయన నివాసం ఉంటున్న రూముకు వెళ్లి చూడగా లోని నుండి తలుపు గడియ వేసి ఉంది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు తలుపు తీసి చూడగా మంచంపై ఖాజా మెహరాజ్ విగత జీవిగా పడి ఉన్నాడు. కాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. సోమవారం షార్జాలో పోస్టుమార్టం అనంతరం ఆ మృతదేహాన్ని ఇండియాకు తరలించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని మెహరాజ్ మృతదేహాన్ని వెంటనే భారతదేశానికి తరలించేందుకు కృషి చేయాలని ఆయన కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు. మహారాజ్ మృతదేహం కొరకు కుటుంబ సభ్యులు కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు. మృతునికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు.

# ఏసీబికి చిక్కిన జిల్లా విద్యా శాఖాధికారి



ములుగు ప్రతినిధి: ములుగు జిల్లా కేంద్రంలోని డీసిఈవో (జిల్లా విద్యా శాఖ అధికారి) కార్యాలయంలో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో షాకింగ్ వాస్తవాలు వెలుగుచూశాయి. లంచం తీసుకుంటూ డీఈవో పాణిని, ఆయన సహచరుడు సీనియర్ అసిస్టెంట్ దిలీప్ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా దొరికారు.ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు సిక్ లీవ్ పూర్తయి మళ్లీ తన పోస్టింగ్ కోసం డీఈవో కార్యాలయాన్ని ఆశ్రయించాడు. అయితే ఆ ఉపాధ్యాయుడి ఫైల్‌ను ముందుకు కదపడానికి అధికారులు ఏకంగా రూ.20,000 లంచం డిమాండ్ చేసినట్టు సమాచారం. ఈ విషయాన్ని బాధిత ఉపాధ్యాయుడు ఏసీబీకి ఫిర్యాదు చేయగా, ఏసీబీ అధికారులు ముందస్తుగా పథకం వేసి రెడ్‌హ్యాండెడ్‌గా అధికారులు లంచం తీసుకుంటూ పట్టుకున్నారు. ములుగు డీఈవో పాణిని 20000, ఆయన సహచరుడు సీనియర్ అసిస్టెంట్ దిలీప్ 5000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.డీఈవో పాణిని లంచం కేసులో పట్టుబడటంతో జిల్లా విద్యా శాఖలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేయాల్సిన అధికారులు ఇలా లంచాల కుంభకోణాల్లో పడటం పై జిల్లా వాసులు ఒక్కసారిగా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పట్టుబడిన డీఈవో పాణిని, సీనియర్ అసిస్టెంట్ దిలీప్ ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని విచారణ చేసి మంగళవారం వరంగల్ లోని ఏసీబి కోర్టులో ఇద్దరినీ ప్రవేశ పెడతామని ఏసీబి డీఎస్పీ సాంబయ్య విలేకరుల సమావేశంలో తెలిపారు.

# జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద హైటెన్షన్

## సమస్యలపై అధికారులను నిలదీసేందుకు వచ్చిన బీజేపీ నేతలు




హైదరాబాద్, జూన్16 : నగరంలోని జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బల్దియా కార్యాలయం ముందు బీజేఎ ఆందోళనకు దిగింది. నగర సమస్యలపై అధికారులను నిలదీసేందుకు కమలం నేతలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ ఆఫీస్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వీధిదీపాలు, రోడ్ల సమస్యతో పాటు డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ నిరసనకు దిగింది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కమిషనర్ ఛాంబర్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్పొరేటర్లు, బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం చెలరేగింది. రామ్‌నగర్ కార్పోరేటర్లు గోడలు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు , బీజేపీ నేతలకు మధ్య తోపులాట జరిగింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను కలిసేందుకు వచ్చిన బీజేపీ కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జీహెచ్‌ఎంసీ ఆఫీస్ గేట్ ముందు కూర్చుని బీజేపీ నేతలు ఆందోళన చేస్తున్నారు. హైదరాబాద్‌లో వీధి దీపాలు, రోడ్లు సరిగా లేకపోవడం, నాలాల పూడిక తీయకపోవడం వంటి అనేక సమస్యలు నగర వాసులను వెంటాడుతున్నాయని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున బీజేపీ నేతలు జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను చెప్పేందుకు వస్తే గేట్లు మూసేసి రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరంగా చెబుతున్న హైదరాబాద్ ఇప్పుడు వీధి దీపాలు లేక అంధకారంలో ఉందన్నారు. వీధిదీపాలు లేని కారణంగా గల్లీల్లో, కాలనీల్లో గంజాయికి అడ్డాలుగా మారాయని తెలిపారు. యువత పక్కదారి పడుతోందని, మద్యం సేవించి మహిళలను ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్‌లోనే ఇలా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉందో అంటూ ఆ పార్టీ నేతలు నిలదీశారు. తప్పకుండా బల్దియా కమిషనర్‌ను కలుస్తామని.. తమను లోపలికి పంపించకపోతే కమిషనర్ బయటకు వచ్చే వరకు ఇక్కడే ఉండి ఆందోళన చేస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.

### ప్రతిభా వంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా విభిన్నప్రతిభా వంతునికి హైడ్రాలిక్ నీ జాయింట్ విత్ కార్బన్ ఫైబర్ ఫూట్ 5 సీల్ లైనర్ ను అందజేసినజిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి : ప్రతిభా వంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా విభిన్న ప్రతిభావంతునికి ఎమ్ పి లాడ్స్ ద్వారా హైడ్రాలిక్ నీ జాయింట్ విత్ కార్బన్ ఫైబర్ ఫూట్ 5 సీల్ లైనర్ ను జాయింట్ కలెక్టర్. శుభం బన్సల్ తో కలసి జిల్లా కలెక్టర్. డా ఎస్ వెంకటేశ్వర్ అందజేశారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నందు శ్రీకాళహస్తి మండలం ఆంజనేయపురం గ్రామస్థుడైన సుబ్బారాయులు విభిన్న ప్రతిభావంతునికి ఎమ్ పి లాడ్స్ ద్వారా సుమారు 5 లక్షల 70 వేలు రూపాయలు. విలువైన సంగమేశ్వర హెల్త్ ఎయిడ్స్ అండ్ సర్జికల్ ఏజెన్సీ వారు తయారు చేసిన హైడ్రాలిక్ నీ జాయింట్ విత్ కార్బన్ ఫైబర్ ఫూట్ 5 సీల్ లైనర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ప్రతిభా వంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సి ఆర్ అండ్ ఎమ్. ఓ జి. కె. రాజశేఖర్, సంగమేశ్వర హెల్త్ ఎయిడ్స్ అండ్ సర్జికల్ ఏజెన్సీ ప్రొపరైటర్ రాజు, ఇంజనీర్ చెంచల్ భారత్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

# టిటిడి ప్రతిష్ట మరింత పెంచేలా ఢిల్లీ ఎస్వీ కళాశాల

## బీఆర్ నాయుడు, టిటిడి ఛైర్మెన్

తిరుమల, :శ్రీ వేంకటేశ్వర కళాశాల గవర్నింగ్ బాడీ ఛైర్మెన్ గా బీఆర్ నాయుడు ఎంపికటిటిడి ప్రతిష్టను మరింత పెంచేలా ఢిల్లీ శ్రీ వేంకటేశ్వర కళాశాలను రూపొందించాలని అధికారులను టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు కోరారు. తిరుపతి శ్రీ పద్మావతీ అతిథి గృహంలో టిటిడి ఈవో జె. శ్యామలరావు, గవర్నింగ్ బాడీ సభ్యులతో సోమవారం 155వ గవర్నింగ్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్వీ కళాశాల గవర్నింగ్ బాడీ ఛైర్మెన్ గా బీఆర్ నాయుడు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గవర్నింగ్ బాడీ ఛైర్మెన్ గా ఎంపికైన టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడును గవర్నింగ్ బాడీ సభ్యులు అభినందించారు.ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా టిటిడి నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర కళాశాలలో అవసరమైన మౌలిక సదుపాయాల పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు సూచించారు. ఎస్వీ కళాశాలలో తెలుగు విద్యార్థులకు అడ్మిషన్ల కోటాలో ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తరాది వైపున ఉన్నటిటిడి ఆలయాలలో, ఢిల్లీలోని ఎస్వీ కళాశాలకు ఇంజనీరింగ్ పనులు చేపట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా ఇంజనీరింగ్ ఈఈ విభాగాన్ని ఏర్పాటు చేయాలని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావుకు టిటిడి ఛైర్మెన్ సూచించారు. ఎస్వీ కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేలా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు.విద్యార్థులకు ఉపాధికి అవకాశం ఉన్న వృత్తిపరమైన కోర్సులను ప్రవేశ పెట్టాలని సూచించారు. కళాశాలలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, ఇంజనీరింగ్ మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాలం చెల్లిన భవనాల స్థానంలో భవనాల పునర్మానం, ఆడిటోరియం మరమ్మతులు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా నూతన టెక్నాలజీతో కళాశాల ప్రవేశంలో మరింత ఆకర్షణీయంగా ఉండేలా మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు. కళాశాలకు సంబంధించిన పలు అంశాలను ప్రిన్సిపాల్ డా. వఝుల రవి టిటిడి ఛైర్మెన్, ఈవోల దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో ఢిల్లీలో నిర్వహించనున్న గవర్నింగ్ బాడీ సమావేశం నాటికి కళాశాల అభివృద్ధి పనులపై పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను ఛైర్మెన్ కోరారు.ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు డా. పనబాక లక్ష్మీ, ఎస్. నరేష్ కుమార్, ఎండోమెంట్ కమీషనర్ కె. రామచంద్ర మోహన్, ఎఫ్.ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ టివి సత్యనారాయణ, టిటిడి డీఈవో వెంకట సునీల్, పలువురు గవర్నింగ్ బాడీ ప్రతినిధులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS**, and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460